

2లో

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 12, సెప్టెంబర్ 2026 16 పేజీలు

పొట్టకొచ్చిన పైరుకు.. కరెంటు కరువు!



నీటి కోసం బోర్ల వద్ద రైతన్నల ఎదురుచూపులు

విద్యుత్ కోతలతో వాడుతున్న వరి చేలు

కనీసం 8 గంటలు నిరంతర సరఫరా చేయాలని డిమాండ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:
నెలల తరబడి కష్టపడి సాగు చేసిన వరి పంట చేతికొచ్చే సమయానికి నీటి కష్టాలు రైతులను కలవరపెడుతున్నాయి. పంట కీలక దశకు చేరుకున్న వేళ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో బోర్ల నుంచి నీటిని తోడుకోలేక పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోర్లు ఉన్నా.. కరెంటు సక్రమంగా లేకపోవడంతో పొలాలకు నీరు పారించలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. దీంతో పలు ప్రాంతాల్లో వరి పైరు వాడిపోతుండగా, భూములు నెర్రలు చాస్తున్నాయని చెబుతున్నారు.

పొట్ట దశలో నీరే కీలకం

వరి సాగులో పొట్ట దశ అత్యంత కీలకమైనదని రైతులు పేర్కొంటున్నారు. ఈ సమయంలో పంటకు సరిపడా నీరు అందితేనే వెన్ను బలంగా వచ్చి గింజలు నిండుతాయని చెబుతున్నారు. నీటి ఎద్దడి కొనసాగితే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పచ్చగా కళకళలాడాల్సిన పొలాలు నీటి కోసం ఎదురు చూస్తున్నాయని, మరికొన్ని చోట్ల పైరు వాడిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని తెలిపారు.

నేడు
వరల్డ్ ఫస్ట్ ఎయిడ్ డే

ప్రథమ చికిత్సతో ప్రాణ రక్షణ

- ఎమర్జెన్సీలో తొలి నిమిషాలే కీలకం
- సీపీఆర్‌పై అవగాహన అవసరం
- ఇంటికొక్కరికి ఫస్ట్ ఎయిడ్ శిక్షణ
- తెలియక చేసే ప్రక్రియతో ప్రమాదం
- సంపూర్ణ అవగాహనతో ప్రాణ రక్షణ



కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త : ప్రమాదం ఎప్పుడు... ఎక్కడ... ఎలా... జరుగుతుందో ఎవరు ఊహించలేరు. రోడ్డు ప్రమాదం, అగ్ని ప్రమాదంతో కాలడం, అకస్మాత్తుగా స్పృహ కోల్పో వడం, గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో వైద్య సాయం అందేలోపు తీసుకునే చర్యలు ఎంతో కీలకం. అలాంటి సమయంలో బాధితుడిని ఆసుపత్రికి చేర్చేలోపు అందించే తక్షణ సహాయమే ప్రథమ చికిత్స. సరైన సమయంలో, సరైన విధంగా ప్రథమ చికిత్స అందిస్తే పరిస్థితి విషమించకుండా చూడటంతోపాటు ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది.



2లో

గణపతి ఉత్సవాలు.. కాలుష్య నియంత్రణ ఎక్కడ?

2లో



- నదికి ముప్పుపీవోపీపై నిఘా కరువు
- మార్కెట్లపై పర్యవేక్షణ ఏదీ?
- నిమజ్జనం తర్వాతే
- హడావుడితూతూ మంత్రంగా చర్యలు

గోదావరిఖని, ప్రభాతవార్త: వినాయక చవితి వేళ పర్యావరణ పరిరక్షణపై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రామగుండం ప్రాంతీయ కార్యాలయం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రామగుండం పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఇప్పటికే గోదావరి, చెరువులపై కాలుష్య ప్రభావం ఉండగా.. పండుగ సందర్భంగా విగ్రహాల నిమజ్జనం అదనపు భారంగా మారే అవకాశం ఉందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గణపతి ఉత్సవాలు.. కాలుష్య నియంత్రణ ఎక్కడ?

నదికి ముప్పుపీవోపీపై నిఘా కరువుమార్కెట్లపై పర్యవేక్షణ ఏదీ?

నిమజ్జనం తర్వాతే హడావుడితూతూ మంత్రంగా చర్యలు

గోదావరిఖని, ప్రభాతవార్త: వినాయక చవితి వేళ పర్యావరణ పరిరక్షణపై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి రామగుండం ప్రాంతీయ కార్యాలయం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రామగుండం పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఇప్పటికే గోదావరి, చెరువులపై కాలుష్య ప్రభావం ఉండగా.. పండుగ సందర్భంగా విగ్రహాల నిమజ్జనం అదనపు భారంగా మారే అవకాశం ఉందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రచారమే తప్ప..?

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగాన్ని తగ్గించేందుకు పీసీబీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సహజ రంగులు వినియోగించాలని మండపాల నిర్వాహకులకు సూచనలు చేస్తున్నారు. అయితే మార్కెట్లలో రసాయన రంగులతో కూడిన విగ్రహాల విక్రయాలను ముందుగానే గుర్తించి అడ్డుకోవడంలో క్షేత్రస్థాయి నిఘా అంతంతమాత్రంగానే ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి.

కలుషితమవుతున్న గోదావరి? ....

గోదావరిఖని, రామగుండం పరిసర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో విగ్రహాలు గోదావరిలో నిమజ్జనం చేస్తారు. పీవోపీ, రసాయన రంగులు, ఇతర అలంకరణ సామగ్రి నీటిలో కలిస్తే జలచరాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయినా నిమజ్జనానికి ముందే విగ్రహాల తనిఖీ, నిబంధనల అమలుపై కఠిన నిఘా ఉండాల్సి ఉండగా.. ఆ స్థాయిలో చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

కుంటలు సిద్ధమయ్యేదెప్పుడు? .....

కాలుష్యాన్ని తగ్గించేందుకు కృత్రిమ నిమజ్జన కుంటలు ఏర్పాటు చేయడం, వాటి నిర్వహణపై స్థానిక సంస్థలతో సమన్వయం చేయాల్సి ఉంది. అయితే కుంటల ఏర్పాటులో జాప్యం, ఏర్పాటు చేసిన వాటిలో నీటి నిర్వహణ, నిమజ్జనం అనంతరం వ్యర్థాల తొలగింపుపై స్పష్టమైన కార్యాచరణ కనిపించకపోవడం ప్రశ్నలకు తావిస్తోంది. నిమజ్జనం పూర్తయ్యాక పూజా సామగ్రి, ప్లాస్టిక్ వ్యర్థాలు, విగ్రహాల అవశేషాలు నదిలోనే మిగిలితే పర్యావరణ పరిరక్షణ చర్యల అసలు ఉద్దేశమే దెబ్బతింటుందని పర్యావరణ వేత్తలు అంటున్నారు.

నోటీసులతో సరి? ....

పండుగకు ముందే మార్కెట్లలో తనిఖీలు చేసి పీవోపీ విగ్రహాలు, నిషేధిత అలంకరణ సామగ్రి విక్రయాలపై చర్యలు తీసుకోవాల్సి ఉన్నా.. చివరి దశలో నోటీసులు, అవగాహనకే పరిమితమవుతున్నారన్న విమర్శలు ఉన్నా యి. పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యంపై నిఘా ఎంత అవసరమో.. పండుగల సమయంలో ఒక్కసారిగా పెరిగే కాలుష్యాన్ని నియంత్రించడమూ అంతే ముఖ్యమని పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు.

చర్యలు కాగితాలకేనా? .....

మట్టి విగ్రహాల పంపిణీ, అవగాహన ప్రచారాలతో పర్యావరణ పరిరక్షణ పూర్తి కాదని.. నిబంధనలు ఉల్లంఘించే వారిపై క్షేత్రస్థాయిలో తనిఖీలు, స్వాధీనం, జరిమానాలు, నిమజ్జనం అనంతరం వ్యర్థాల తొలగింపు వరకు పర్యవేక్షణ ఉండాలని స్థానికులు కోరుతున్నారు. గోదావరి వంటి ప్రధాన జలవనరును కాపాడాలంటే పండుగకు ముందు ప్రచారం కాదు.. పండుగ సమయంలో పర్యవేక్షణ, నిమజ్జనం తర్వాత బాధ్యత అవసరమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పొట్టకొచ్చిన పైరుకు.. కరెంటు కరువు!

నీటి కోసం బోర్ల వద్ద రైతన్నల ఎదురుచూపులు

విద్యుత్ కోతలతో వాడుతున్న వరి చేలు

కనీసం 8 గంటలు నిరంతర సరఫరా చేయాలని డిమాండ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

నెలల తరబడి కష్టపడి సాగు చేసిన వరి పంట చేతికొచ్చే సమయానికి నీటి కష్టాలు రైతులను కలవరపెడుతున్నాయి. పంట కీలక దశకు చేరుకున్న వేళ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో బోర్ల నుంచి నీటిని తోడుకోలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోర్లు ఉన్నా.. కరెంటు సక్రమంగా లేకపోవడంతో పొలాలకు నీరు పారించలేని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. దీంతో పలు ప్రాంతాల్లో వరి పైరు వాడిపోతుండగా, భూములు నెర్రెలు చాస్తున్నాయని చెబుతున్నారు.

పొట్ట దశలో నీరే కీలకం

వరి సాగులో పొట్ట దశ అత్యంత కీలకమైనదని రైతులు పేర్కొంటున్నారు. ఈ సమయంలో పంటకు సరిపడా నీరు అందితేనే వెన్ను బలంగా వచ్చి గింజలు నిండుతాయని చెబుతున్నారు. నీటి ఎద్దడి కొనసాగితే దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పచ్చగా కళకళలాడాల్సిన పొలాలు నీటి కోసం ఎదురుచూస్తున్నాయని, మరికొన్ని చోట్ల పైరు వాడిపోతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని తెలిపారు.

కరెంటు కోసం బోర్ల వద్ద పడిగాపులు

వ్యవసాయ బోర్లపై ఆధారపడిన రైతులు విద్యుత్ సరఫరా కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని అంటున్నారు. కరెంటు వచ్చినా కొద్దిసేపటికే నిలిచిపోవడంతో మోటార్లు నిరంతరాయంగా నడపలేక పోతున్నామని చెబుతున్నారు. దీంతో అందుబాటులో ఉన్న కొద్దిపాటి నీటితోనే పంటను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. దీనికితోడు కొన్ని ప్రాంతాల్లో లోవోల్టేజీ సమస్య కూడా రైతులను వేధిస్తోంది. తక్కువ వోల్టేజీ కారణంగా మోటార్లు సరిగా పనిచేయకపోవడం, పంపుసెట్లు మొరాయించడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు చెబుతున్నారు. తరచూ మోటార్లు దెబ్బతింటే మరమ్మతులకు అదనపు ఖర్చు భరించాల్సి వస్తోందని వాపోతున్నారు.

చివరి దశలో పెట్టుబడులపై బెంగ

విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, దుక్కులు, నాట్లు, కూలీలకు ఇప్పటికే భారీగా ఖర్చు చేశామని రైతులు చెబుతున్నారు. చాలామంది అప్పులు చేసి సాగు చేపట్టారని, ఇప్పుడు పంట కీలక దశలో నీరు అందకపోతే పెట్టుబడులు సైతం చేతికందకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకాలం పంటను కంటికి రెప్పలా కాపాడుకుని వచ్చామని, చివరి దశలో విద్యుత్ సమస్యతో పంట నష్టపోతే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

8 గంటల నిరంతర విద్యుత్ ఇవ్వాలి : లక్కం మహిపాల్ యాదవ్



పంట పొట్ట దశకు వచ్చింది. ఇప్పుడు నీరు అందకపోతే దిగుబడి తగ్గుతుంది. రోజుకు కనీసం ఎనిమిది గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేస్తే బోర్ల ద్వారా నీరు అందించి పంటను కాపాడు కుంటాం"

విద్యుత్ కోతలపై అధికారులు తక్షణమే స్పందించాలి. రైతు ఏనుగు వెంకట్‌రెడ్డి



క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి పంటలకు అవసరమైన సమయంలో విద్యుత్ అందించాలి. పంట కీలక దశలో ఉన్నందున మరో కొద్దిరోజులు నీటి కొరత ఏర్పడినా దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల వారీగా సరఫరా పరిస్థితిని పరిశీలించి లోవోల్టేజీ, తరచూ అంతరాయాల సమస్యలను పరిష్కరించాలి.



ప్రథమ చికిత్సతో ప్రాణ రక్షణ

నేడు వరల్డ్ ఫస్ట్ ఎయిడ్ డే

ఎమర్జెన్సీలో తొలి నిమిషాలే కీలకం

సీపీఆర్‌పై అవగాహన అవసరం

ఇంటికొక్కరికి ఫస్ట్ ఎయిడ్ శిక్షణ

తెలియక చేసే ప్రక్రియతో ప్రమాదం

సంపూర్ణ అవగాహనతో ప్రాణ రక్షణ

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త : ప్రమాదం ఎప్పుడు... ఎక్కడ... ఎలా... జరుగుతుందో ఎవరు ఊహించలేరు. రోడ్డు ప్రమాదం, అగ్నిప్రమాదంతో కాలడం, అకస్మాత్తుగా స్పృహ కోల్పోవడం, గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో వైద్య సాయం అందేలోపు తీసుకునే చర్యలు ఎంతో కీలకం. అలాంటి సమయంలో బాధితుడిని ఆసుపత్రికి చేర్చేలోపు అందించే తక్షణ సహాయమే ప్రథమ చికిత్స. సరైన సమయంలో, సరైన విధంగా ప్రథమ చికిత్స అందిస్తే పరిస్థితి విషమించకుండా చూడటంతోపాటు ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది.

నేడు ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం...

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ రెండో శనివారం ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం నిర్వహిస్తారు. ఈ సంవత్సరం ఇది సెప్టెంబర్ 12న జరుగుతోంది. ఈ ఏడాది అంతర్జాతీయ రెడ్‌క్రాస్, రెడ్‌క్రెసెంట్ సొసైటీల సమాఖ్య ప్రధానంగా వలస సందర్భాలలో ప్రథమ చికిత్స అనే అంశంపై దృష్టి సారిస్తోంది. ప్రమాదాలు, ఆరోగ్య అత్యవసర పరిస్థితులు ఎక్కడైనా ఎదురుకావచ్చని, ప్రథమ చికిత్సపై అవగాహన ప్రతి ఒక్కరికీ అవసరమని ఈ దినోత్సవం గుర్తుచేస్తోంది. ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం సందర్భంగా ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

ఎమర్జెన్సీలో తొలి నిమిషాలే కీలకం

ప్రమాదం జరిగిన వెంటనే భయాందోళనలకు గురికాకుండా పరిస్థితిని అంచనా వేయడం, అత్యవసర వైద్య సహాయం కోసం సమాచారం ఇవ్వడం, అవసరమైన మేరకు ప్రథమ చికిత్స అందించడం ముఖ్యం. ముఖ్యంగా అధిక రక్తస్రావం ఉన్నప్పుడు తగిన ఒత్తిడి ద్వారా రక్తస్రావాన్ని నియంత్రించే ప్రయత్నం చేయడం, కాలిన గాయాల విషయంలో సరైన ప్రాథమిక చర్యలు తీసుకోవడం, టెన్షన్ లో వ్యక్తికి పరిస్థితికి అనుగుణంగా సహాయం చేయడం వంటి అంశాలపై శిక్షణ ఉండాలి.

సీపీఆర్‌పై అవగాహన అవసరం...

అకస్మాత్తుగా వ్యక్తి స్పందించకపోవడం, సాధారణంగా శ్వాస తీసుకోకపోవడం వంటి పరిస్థితుల్లో అత్యవసర వైద్యసేవలకు సమాచారం ఇవ్వడంతో పాటు శిక్షణ పొందిన వ్యక్తులు సీపీఆర్ వంటి ప్రాణరక్షక చర్యలు ప్రారంభించడం కీలకం. ఇలాంటి నైపుణ్యాలను పుస్తకాలలో చదువుకుని ప్రయోగం చేయడం కంటే నిపుణుల వద్ద శిక్షణ పొందడం ఉత్తమం. అత్యవసర పరిస్థితుల్లో శిక్షణ పొందిన సమీప వ్యక్తి స్పందన ప్రాణాలను కాపాడడంలో కీలకంగా మారుతుంది.

ఇంటికొక్కరికి ఫస్ట్ ఎయిడ్ శిక్షణ....


ప్రథమ చికిత్సపై అవగాహన కేవలం వైద్య సిబ్బందికే పరిమితం కాకూడదు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసులు, డ్రైవర్లు, పారిశ్రామిక కార్మికులు, కార్యాలయ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, సాధారణ ప్రజలకు కూడా ప్రాథమిక శిక్షణ అందించాలి. ప్రతి ఇంట్లో కనీసం ఒకరికి ప్రథమ చికిత్సపై అవగాహన ఉంటే అత్యవసర సమయంలో కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగపడుతుంది.

తెలియక చేసే ప్రక్రియతో ప్రమాదం...

ప్రథమ చికిత్స పేరుతో శాస్త్రీయ ఆధారం లేని పద్ధతులు పాటించడం కూడా ప్రమాదకరమే. గాయాలపై తెలియని ఆకుపసరులు రాయడం, కాలిన గాయాలపై అనవసరమైన పదార్థాలు పూయడం, తీవ్రమైన గాయాలను స్వయంగా చికిత్స చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి. పరిస్థితి తీవ్రంగా ఉంటే ఆలస్యం చేయకుండా వైద్య సహాయం పొందాలి.

సంపూర్ణ అవగాహనతోనే ప్రాణ రక్షణ...

అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లేదా వైద్య సహాయం వచ్చే వరకు బాధితుడికి సురక్షితంగా, శాస్త్రీయం గా అందించే ప్రథమ చికిత్స ఎంతో విలువైనది. అందుకే "ప్రథమ చికిత్స తెలుసుకోవడం అంటే, ప్రాణాన్ని కాపాడే అవకాశం పొందడం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.



శ్రావణ మాస సేవలపై ఆలయ సిబ్బందికి ఈవో అభినందనలు..

వేములవాడ ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర సదనం ఓపెన్‌హాల్‌లో ఆలయ ఉద్యోగులు, సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. శ్రావణ మాసంలో రాజన్న ఆలయంతో పాటు భీమేశ్వర స్వామి, బద్ది పోచమ్మ తదితర ఆలయాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో సమర్థవంతంగా సేవలందించిన సిబ్బందిని ఈవో రమాదేవి ప్రత్యేకంగా అభినందించారు.శ్రావణ మాసమంతా ఈవోతో కలిసి డీఈవో ప్రతాప్ నవీన్‌కుమార్ క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉద్యోగులు ప్రత్యేక డ్యూటీలు నిర్వహిస్తూ సొంత ఇంటి బాధ్యతలా అంకితభావంతో సేవలందించారని ఈవో ప్రశంసించారు.ఉత్సవాలు విజయవంతం



కావడానికి సహకరించిన ఎస్పీఎఫ్, హోంగార్డులు, పోలీస్ సిబ్బంది, ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, అర్చకులు, వేద పండితులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లోనూ ఇదే సేవా దృక్పథంతో సమష్టిగా పనిచేసి రాజన్న క్షేత్ర ఖ్యాతిని మరింత పెంచాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదులో పోలీసుల నిర్లక్ష్యాన్ని వీడాలి

పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట బాధితులకు న్యాయం కోరుతూ ఆల్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళన



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదులో పోలీసుల నిర్లక్ష్యాన్ని వీడాలని ఆల్ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. దళితులపై జరుగుతున్న అరాచకాలను, కులం పేరుతో దూషణలు, బెదిరింపులను కఠినంగా అణచివేయాలని కోరుతూ పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ, పెద్దకల్వల గ్రామం పెద్దబొంకూరు శివారులో భూమి కొనుగోలు విషయమై తలెత్తిన వివాదంలో ఉదయ్‌నగర్‌కు చెందిన కుక్క కనకరాజు, ఇందిరానగర్‌కు చెందిన బొంకురి నరేందర్ పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆగస్టు 12న మధ్యాహ్నం 1:10 గంటల సమయంలో నేతేట్ల వెంకటేష్ వద్దకు వెళ్లిన తమను చెలకల శ్రీనివాస్, ఐలయ్య, మనోజ్ గొడవకు దిగి కులం పేరుతో దూషించి, చంపుతామని బెదిరించారని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు. సంబంధిత సీఐపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే డీసీపీ, సీపీలను కలిసి వినతిపత్రాలు అందజేస్తామని, ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్క శ్రావణ్ కుమార్, కుక్క అశోక్, బొంకురి నరేందర్, మామిడిపల్లి బాపయ్య, నంబయ్య, సతీష్, రామిళ్ల శారద, కల్లపెల్లి అశోక్, మోదుంపెల్లి శ్రావణ్, శ్రావణ్, నూనె వెంకటేష్ తదితరులతో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అనుమానంతో మహిళ దారుణ హత్య

నిందితుడికి జీవిత ఖైదు



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : అనుమానం, ఆర్థిక వివాదాలతో మహిళను దారుణంగా హత్య చేసిన నేరస్థుడికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు జీవిత ఖైదు విధించింది. నిందితుడు పైడిపాల వెంకటేశ్వర్లు అలియాస్ వెంకటేష్‌కు జీవిత ఖైదుతో పాటు ..1,000 జరిమానా విధిస్తూ న్యాయ స్థానం శుక్రవారం తీర్పునిచ్చింది.

కేసు వివరాలు:

సంఘటన: 2023 జూన్ 29న కరీంనగర్‌లోని క్రిస్టల్ ప్లాజా అపార్ట్‌మెంట్ (ఫ్లాట్ నం.203)లో గుండా సరిత అనే మహిళ హత్యకు గురైంది.మృతురాలితో సన్నిహిత సంబంధం ఉన్న వెంకటేశ్వర్లుకు, ఆమె వాట్సాప్ సంభాషణలు, డబ్బు వ్యవహారాలపై అనుమానం పెరిగింది. వివాదం ముదరడంతో వెంకటేశ్వర్లు సరితను దారుణంగా హత్య చేశాడు.

హత్య తర్వాత మృతురాలి బ్యాంక్ ఖాతా నుంచి ..90,000 తన ఖాతాకు బదిలీ చేసుకున్నాడు. ఆమె ఫోన్, చెక్‌బుక్, బ్యాంకు కార్డులు ఎత్తుకెళ్లి, ఆమె వాట్సాప్ నుంచే సందేశాలు పంపుతూ బతికే ఉందనే నాటకమాడాడు. న్యాయస్థానం శిక్ష ఖరారు చేయడంతో, 2026 సంవత్సరంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇది 22వ కన్విక్షన్గా నిలిచింది. అధికారులకు సీపీ అభినందనలు: కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి శిక్ష పడేలా చూసిన ఏసీపీ సీసీఆర్బి శ్రీనివాస్ జి, దర్యాప్తు అధికారి ఎం. రవి కుమార్, నాటి ఇన్‌స్పెక్టర్ కె. రామ్ చందర్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. ప్రతాప్, కోర్టు డ్యూటీ సిబ్బందిని కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌష్ ఆలం అభినందించారు.

నవరాత్రుత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: పెద్దపల్లి మండల పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి తహశీల్దార్ రాజయ్య సూచించారు. పెద్దపల్లి తహశీల్దార్ కార్యాలయంలో డీజే ఓనర్లు, ఆపరేటర్లతో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వినాయక నిమజ్జన ఊరేగింపులో ఎలాంటి డీజే సౌండ్ సిస్టమ్‌లను ఉపయోగించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. విపరీతమైన శబ్ద కాలుష్యం వల్ల వృద్ధులు, రోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు, సామరస్యపూర్వక వాతావరణంలో పండుగ జరుపుకోవడానికి ఉత్సవ కమిటీలు, డీజే నిర్వాహకులు అందరూ పోలీసు శాఖకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఒకవేళ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తే మాత్రం ఎలాంటి ఉపేక్ష లేకుండా డీజేలను సీజ్ చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నిర్వహకులు పోలీసుల సూచనలు పాటించాలి



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

::వినాయక విగ్రహ ప్రతిష్ట చేసిన రోజు నుండి నవరాత్రి ఉత్సవాల వరకు మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ సూచించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవాలని వినాయక విగ్రహాల ఏర్పాటు కోసం పోలీస్ శాఖ నిర్దేశించిన విధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలని ఎస్సై సూచించారు. మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, విగ్రహం ఎత్తు, మండపం వివరాలు, ప్రతిష్ఠాపన తేదీ, నిమజ్జనం తేదీ తదితర వివరాలను దరఖాస్తులో స్పష్టంగా నమోదు చేయాలన్నారు.వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, వాలంటీర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, చిరునామాలను పోలీసులకు అందుబాటులో ఉంచాలని సూచించారు.మండపాల నిర్మాణంలో నాణ్యత, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యుత్ వైర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారునిమజ్జనం కోసం వెళ్లే వాహనాల వివరాలను ముందుగానే తెలియజేయాలని, నిమజ్జనం ప్రదేశానికి చేరుకునే మార్గంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు పోలీసు వారి నిబంధనలు ఎవరైనా అతిక్రమించిన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

ఇంకుడు గుంతల నిర్మాణాల పరిశీలన



జూలపల్లి, ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇంకుడు గుంతల నిర్మాణాలను శుక్రవారం అధికారు లు పరిశీలించారు. గ్రామంలో చేఎ డుతున్న ఇంకుడు గుంతల నిర్మా ణ పనుల పురోగతిని పరిశీలించి, పనుల నాణ్యతను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్ప ంచ్ తొగరు శ్రీనివాస్,ఎంపీఓ శేషయ్య, ఆర్డ బ్ల్యూఎస్ శివప్రసాద్,ఏపీఓ సదానందం, పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్,ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్,శేఖర్,కొండపల్లి నవీన్‌తో పాల్గొన్నారు.

మల్లయ్య కుటుంబానికి పరామర్శ



ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన మడ్డి మల్లయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన కుమారులు విక్రమ్, కిషోర్‌తో పాటు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లయ్య మృతికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు గాధం శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రశాంత్ గౌడ్‌తో పాటు సాధరెడ్డి, అశోక్, శ్రీనివాస్, అజయ్, వినయ్, సదానందం, లింగయ్య, సమయ్య, ఈశ్వరయ్య, రాజు, సంపత్, రాజ్‌కుమార్, రాములు, బుచ్చయ్య, చెందర్‌రావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు



హరిపురంలో విద్యార్థులకు షూల పంపిణీ

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం హరిపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ షూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పెద్దపల్లి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డిని సర్పంచ్ ఘనంగా సన్మానించి అభినందించారు. పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన మహేందర్ రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, పావని, హేమలత, ఉపసర్పంచ్ మాటూరి మహేందర్, ముప్పు రాకేష్, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఆస్తి కోసం కన్నతల్లిని చంపిన కొడుక్కి జీవిత ఖైదు

పోలీస్ లను అభిందించిన సీపీ కరీంనగర్ కోర్టు తీర్పు



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : భూమి వాటా కోసం కన్నతల్లిని రోకలిబండతో కొట్టి దారుణంగా హత్య చేసి, అడ్డువ చ్చిన తమ్ముడిని తీవ్రంగా గాయపరిచిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు పడింది. ఈ మేరకు కరీంనగర్ ఫ్యామిలీ కోర్టు ిజు అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. నిందితుడికి జీవిత ఖైదుతో పాటు..10,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. కేసు వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇరుకుల్ల గ్రామానికి చెందిన అగుర్ల లింగయ్య, తనకు రావాల్సిన భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయాలని కొన్నాళ్లుగా కుటుంబ సభ్యులతో గొడవపడుతున్నాడు. ఈ క్రమంలో 2022, అక్టోబర్ 24న ఉదయం 9:40 గంటల ప్రాంతంలో తల్లి, తమ్ముడితో మళ్లీ తీవ్రంగా ఘర్షణ పడ్డాడు. ఆవేశంతో రగిలిపోయిన లింగయ్య, వారిద్దరినీ చంపేయాలనే ఉద్దేశంతో ఇంట్లోని రోకలిబండతో తలలపై విచక్షణారహితంగా మోదాడు. ఈ దాడిలో తీవ్ర గాయాలైన తల్లి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తమ్ముడు తీవ్ర రక్త గాయాలతో బయటపడ్డాడు. పక్కా ఆధారాలతో శిక్ష.. బాధితుల ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు (క్రైం నం: 318/2022, సెక్షన్లు 302, 307 ఐపీసీ) నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వాదనలతో నేరం రుజువు కావడంతో కోర్టు ఈ శిక్ష ఖరారు చేసింది. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా పనిచేసిన ఏసీపీ సీసీఆర్బి శ్రీనివాస్ జి, నాటి తనిఖీ అధికారి పి. విజ్ఞాన్ రావు, ప్రస్తుత ఇన్ స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జె. శ్రీరాములు, ఎం. ప్రతాప్‌లతో పాటు కోర్టు మానిటరింగ్ సిబ్బందిని కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

విద్యుత్ కంచె తగిలి రైతు మృతి



రుద్రంగి ప్రభాత వార్త : పంటకు అమర్చిన విద్యుత్ కంచె తగిలి రైతు మృతి చెందిన ఘటన రుద్రంగి మండలం రూప్లానాయక్ తండా గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి మండలం రూప్లానా యక్ తండా గ్రామానికి చెందిన భూక్య చందర్ అనే వ్యక్తి అటవీ జంతువుల నుండి తన తన మక్క పంటను కాపాడుకునేందుకు మక్క పంట చుట్టూ విద్యుత్ కంచెను ఏర్పాటు చేశాడన్నారు. తను పెట్టిన విద్యుత్ కంచెకు తగిలి చందర్ విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్ఐ మోతిరాం తెలిపారు. ఎవరై నఅక్రమంగా పంట పొలాలకు అక్రమంగా విద్యుత్ కంచెను అమర్చితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రామగుండంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని త్వరగా నిర్మించాలి

వనరులు అందుబాటులో ఉన్నాయి

అందుబాటు లో 1,800 ఎకరాల భూమి

పూర్వ వైభవం తీసుకురావాలి



గోదావరిఖని ,ప్రభాతవార్త: రామగుండం ప్రాంతాన్ని పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసి భారీ పరిశ్రమలకు కేంద్రంగా తీర్చిదిద్దాలని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో నియోజకవర్గ అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతిపై ఆయన మాట్లాడారు. రామగుండంలో(1 800) మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పెద్దపల్లి జిల్లాలో ఐటీ కేంద్రం ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఎమ్మెల్యే స్వాగతించారు. జిల్లాకు ఐటీ రంగాన్ని తీసుకురావడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఐటీ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు. పెద్దపల్లి జిల్లాలో ఐటీ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

వనరులన్నీ అందుబాటులోనే..

రామగుండం ప్రాంతానికి పారిశ్రామికంగా అనుకూలమైన అనేక వనరులు ఉన్నాయని రాజ్ ఠాకూర్ తెలిపారు. ఎల్లంపల్లి నీరు, విద్యుత్, ఎన్‌టీపీసీ, బొగ్గు వంటి కీలక వనరులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఒక భారీ పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన మౌలిక వనరులు ఒకే ప్రాంతంలో లభించడం రామగుండం ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఈ పరిస్థితులను సద్వినియోగం చేసుకుని భారీ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరారు.

1,800 ఎకరాల భూమి..

రామగుండంలో పరిశ్రమల ఏర్పాటుకు గతంలోనే పెద్ద ఎత్తున భూసేకరణ జరిగిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జెన్‌కోకు సంబంధించిన భూములతోపాటు రైతుల భూములను కలిపి సుమారు 1,800 ఎకరాలు సేకరించినట్లు తెలిపారు. ఇంత విస్తీర్ణంలో భూమి అందుబాటులో ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో పరిశ్రమల ఏర్పాటు జరగలేదన్నారు. ప్రస్తుతం ఆ భూములను వినియోగం లోకి తీసుకువచ్చి కొత్త పరిశ్రమలను నెలకొల్పాల్సిన అవసరం ఉందని సూచించారు.

విద్యుత్ కేంద్రానికి విజ్ఞప్తి .....

రామగుండంలో (1 800) మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటును వేగవంతం చేయాలని రాజ్ ఠాకూర్ అసెంబ్లీ వేదికగా కోరారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు, నీరు, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉన్నందున ఈ ప్రాంతం విద్యుత్ కేంద్రానికి అనుకూలంగా ఉంటుందని చెప్పారు. కొత్త విద్యుత్ కేంద్రం ఏర్పాటుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.

పారిశ్రామిక వైభవం పునరుద్ధరించాలి .....

ఒకప్పుడు రామగుండం ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెంది 'మాంచెస్టర్ ఆఫ్ ఇండియా'గా గుర్తింపు పొందిందని ఎమ్మెల్యే అన్నారు. కాలక్రమంలో పారిశ్రామిక ప్రగతి మందగించడంతో ఆ స్థాయి ప్రాధాన్యం తగ్గిందని పేర్కొన్నారు. రామగుండానికి ఉన్న సహజ వనరులు, మౌలిక వసతులు, పారిశ్రామిక సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త పరిశ్రమలను తీసుకురావాలని కోరారు. భారీ పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉపాధి, వ్యాపార అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రామగుండాన్ని తిరిగి రాష్ట్రంలోని ప్రధాన పారిశ్రామిక కేంద్రాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు.



ఎన్‌టీపీసీ నిధులతో మౌలిక వసతుల అభివృద్ధికి పక్కా ప్రణాళిక రూపొందించాలి

ఎన్‌టీపీసీ సీఎస్ఆర్-సీడీ నిధుల వినియోగంపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎన్‌టీపీసీ సీఎస్ఆర్-సీడీ నిధులను ప్రజలకు మేలు జరిగే రీతిలో పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా పకడ్బందీ ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ భాగస్వామ్యంతో ఎన్‌టీపీసీ సీఎస్ఆర్-సీడీ నిధుల కేటాయింపులు, వ్యయ విధానంపై అధికారులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఈ నిధులను ఏయే రంగాల్లో మళ్లించి అత్యధిక ప్రయోజనం పొందవచ్చనే విషయమై కూలంకషంగా చర్చించి అధికారుల నుండి వివరాలు సేకరిస్తూ, అందుబాటులో ఉన్న నిధులను విద్యాభివృద్ధి, వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల కల్పనకు కేటాయించేలా పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నిధులు దుర్వినియోగం కాకుండా, ప్రభుత్వ నిబంధనలకు కట్టుబడి అత్యంత పారదర్శకంగా, సముచిత రీతిలో ఖర్చు చేసేలా సంబంధిత శాఖల యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొంటూ, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ రూపొందించే ప్రతిపాదనలు సకాలంలో కార్యరూపం దాల్చేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, ముఖ్య ప్రణాళికా అధికారి రవీందర్, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో పాత బస్ స్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలి.

ప్రజావాణిలో జీవన్ రెడ్డి లేఖ కు స్పందన..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: విచారణ చేపట్టి తగు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కి కలెక్టర్ లేఖా.. జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద పోలీస్ క్వార్టర్స్ లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ఈ నెల 7 న జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు.పాత బస్ స్టాండ్ వద్ద శిథిలావస్థకు చేరిన పోలీస్ క్వార్టర్స్ లో విశాలమైన స్థలం అందుబాటులో ఉందని, వాహనదారులకు సైతం సౌకర్యంగా ఉంటుందని జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.పోలీసు కుటుంబాల సంక్షేమార్థం పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు టెండర్ పిలిచి మూడేళ్లు అవుతుందని పేర్కొన్నారు.ఈ మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్, పాత బస్ స్టాండ్ వద్ద పోలీస్ క్వార్టర్స్ లో పోలీసుల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని లేఖ రాశారు.వ్యక్తిగతంగా విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం పోలీస్ ల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ లేఖలో పేర్కొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి పక్కా ప్రణాళిక : అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

పెద్దపల్లి, ప్రభాతవార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా ముగిసేలా అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు అమలు చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు స్పష్టం చేశారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు మరియు గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జన కేంద్రాల వద్ద భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ మళ్లింపు, పారిశుధ్య నిర్వహణ, వైద్య సిబ్బంది అందుబాటు మరియు మార్గమధ్యలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూలంకషంగా చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేస్తూ, పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ స్థాయి వరకు నిమజ్జన ప్రాంతాలను ముందే గుర్తించి, అక్కడికక్కడ రూట్ మ్యాప్‌లు సిద్ధం చేసుకుని తక్షణమే రోడ్డు మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. పండుగ సమయంలో ఎలాంటి అసాధారణ పరిస్థితులు తలెత్తకుండా మద్యం విక్రయాలపై కఠిన నిఘా ఉంచాలని, గతంలో మాదిరిగా రోడ్లపై పశువుల సంచారం వల్ల అంతరాయం కలగకుండా తగిన ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణతో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, సురేష్, ఏసీపీలు గజ్జి కృష్ణ, గోదావరిఖని ఏసీపీ ఇంచార్జ్ స్వామి, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ఖాతాదారుల సేవలే గాయత్రి బ్యాంకు లక్ష్యం

అర్బన్ బ్యాంకుల్లో దేశంలోనే గాయత్రి బ్యాంక్ రెండవ స్థానం..

86 బ్రాంచీలు, రూ.4628 కోట్ల వ్యాపారం

9.55 లక్షల మంది ఖాతాదారులతో 27 ఏళ్లలోకి ఎంట్రీ

బ్యాంక్ సీఈఓ వనమాల శ్రీనివాస్ వెల్లడి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త: ఖాతాదారుల సేవలే గాయత్రి బ్యాంకు లక్ష్యయమని అర్బన్ బ్యాంకుల్లో భారత దేశంలోనే ది గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ రెండవ స్థానంలో నిలిచిందని గాయత్రి కో ఆపరేటివ్ బ్యాంక్ సీఈఓ వనమాల శ్రీనివాస్ అన్నారు.బ్యాంక్ 26వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం జగిత్యాలలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా బ్యాంక్ ముఖ్య కార్య నిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో జగిత్యాల కేంద్రంగా చిన్న యూనిట్ బ్యాంక్‌గా ప్రారంభమైన గాయత్రి బ్యాంక్, 26 ఏళ్ల నిరంతర కృషి, ఖాతాదారుల నమ్మకంతో ఈ రోజు ఒక బృహత్తర సంస్థగా ఎదిగిందని అన్నారు.ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 86 బ్రాంచీల నెట్‌వర్క్‌తో రూ.4628 కోట్ల వ్యాపారాన్ని సాధించామని, తెలంగాణ రాష్ట్రంలో కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల్లో మొదటి స్థానంలో, దక్షిణ భారతదేశ స్థాయిలో రెండవ స్థానంలో నిలిచామని తెలిపారు. అత్యధిక కస్టమర్ బేస్ కలిగిన కోఆపరేటివ్ బ్యాంక్‌గా మొదటి స్థానానికి చేరుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా గాయత్రి నిర్భయ ఖాతా కలిగి ఉండి ప్రమాదంలో మరణించిన కే.శే. అవారి అమరేందర్‌కు చెందిన రూ.2 లక్షల బీమా చెక్కును ఆయన కుమారుడు, నామిని అయిన అవారి అక్షయ్ కుమార్‌కు సీఈఓ చేతుల మీదుగా అంద జేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్లు ఎం.వి.జె. శాస్త్రి, శ్రీలత, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు సి.హెచ్. సత్యనారాయణ, బింగి తిరుపతి, బి. ప్రవీణ్ కుమార్, ఆర్.కె.వి. అరుణ్ కుమార్‌తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంక్ ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మె ర్యాలీ

నిరసన, ధర్నా నిర్వహణ



కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త: దేశవ్యాప్త బ్యాంకింగ్ సమ్మెలో భాగంగా, కరీంనగర్ పట్టణంలోని వివిధ బ్యాంకుల ఉద్యోగులు శుక్రవారం నాడు ర్యాలీ నిర్వహించి, నిరసన, ధర్నా చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని, వివక్షా పూరితమైన పనితీరు ఆధారిత ప్రోత్సాహకం విధానాన్ని ఉపసంహరించుకోవాలని, 90 శాతం మందికి ప్రాతినిధ్యం వహించే ఏడు సంఘాల ఉమ్మడి వేదిక అయిన యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకింగ్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది.పట్టణంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయం వద్ద నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది. ఆర్టీసీ బస్ స్టాండ్, ఇందిరా చౌక్ ప్రాంతాల మీదుగా వెళ్ళిన ఈ ర్యాలీ, చివరకు ఆర్టీసీ బస్ స్టేషన్ కాంప్లెక్స్‌లో నిరసన ధర్నాతో ముగిసింది.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AT: JAGTIALA.

S. No. 11 of 2026Between:Kyatham Mallesham...Appellant/PlaintiffAND1. Bharathapu Gangadhar2. Kola Deepak...Respondents/DefendantsTo1. Bharathapu Gangadhar S/o Hanmandlu age: 47 years occ: H. No. 7-3-32 Pochammawada of Jagtial town and district.2. Kola Deepak S/o Gangaram age: 50 years occ: Auto Riskhaw Driver R/o H. no. 11-47/1 Chelgal village of Jagtial Mandal and district.Whereas the above named appellant/plaintiff has filed appeal suit against you the respondents/defendants No. 1 & 2 and inspite of sending notices you are evading to take the same. The case is posted to 17-09-2026 at 10:30 a.m. for your appearance and counter & defense if any before the Hon'ble Couri failing which the matter will be decided in your absence.(By Order of the Court)V. Venu Gopal Advocate for appellant/plaintiff Jagtial.

పారిశ్రామిక భూమిని నివాస ప్రాంతంగా మార్చొద్దు

మున్సిపల్ అత్యవసర సమావేశంలో ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప అభ్యంతరం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో మాస్టర్ ప్లాన్ ప్రకారం పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న భూమిని నివాస ప్రాంతంగా మార్చే ప్రతిపాదనను నిలిపివేయాలని 7వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఈ అంశంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో ఈ ప్రాంతంలో ఆరెంజ్ కేటగిరీకి చెందిన పారాబాయిల్డ్ రైస్ మిల్లు నిర్వహించినందున భూమి, భూగర్భ జలాలు కలుషితమై ఉండే అవకాశం ఉందని స్వరూప పేర్కొన్నారు. మిల్లు తొలగింపునకు సంబంధించిన కాలుష్య నియంత్రణ మండలి ధ్రువీకరణతో పాటు నేల, నీటి పరీక్షల నివేదికలు లేకుండా భూమిని నివాస ప్రాంతంగా మార్చే ప్రతిపాదనను ఎలా పరిగణిస్తారని ప్రశ్నించారు. అలాగే రెవెన్యూ రికార్డుల్లో బండ్లబాటగా, ప్రజా రహదారిగా నమోదైన మార్గాన్ని ప్రైవేటు లేఅవుట్‌లో కలపడం నిబంధనలకు విరుద్ధమని ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ఆర్డీవో లేదా కలెక్టర్ అనుమతులు ఉన్నాయా అనే విషయాన్ని స్పష్టం చేయాలని కోరారు. మాస్టర్ ప్లాన్‌లో పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న భూమి వినియోగాన్ని మార్చే అధికారం సంబంధిత ప్రభుత్వ శాఖకే ఉంటుందని, ప్రభుత్వం నుంచి అధికారిక భూ వినియోగ మార్పు ఉత్తర్వులు రాకముందే మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలపకూడదని స్వరూప స్పష్టం చేశారు. ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించే ప్రక్రియ పూర్తికాకుండానే ఈ అంశాన్ని అత్యవసర ఎజెండాలో చేర్చడంపైనా ఆమె ప్రశ్నలు లేవనెత్తారు. కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు, కలెక్టర్ ఉత్తర్వులు, ప్రభుత్వ భూ వినియోగ మార్పు ఉత్తర్వులు వచ్చే వరకు ప్రతిపాదనను వాయిదా వేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రతిపాదనకు మెజారిటీతో ఆమోదం తెలిపినా, తాను వ్యక్తం చేసిన అభ్యంతరాలను సమావేశపు మినిట్స్ పుస్తకంలో వ్యతిరేకతగా నమోదు చేయాలని కోరారు. ఈ మేరకు వినతిపత్రం ప్రతులను ఆర్డీవో, మెట్ పల్లి తహసీల్దార్, మున్సిపల్ అధికారులకు అందజేశారు.

మట్టి వినాయకుడి వైపు మెట్‌పల్లి అడుగులు

12 ఏళ్లుగా ఆర్యవైశ్య సంఘం అవగాహన..

మండపాల్లో పెరుగుతున్న మట్టి విగ్రహాల వినియోగం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం చేపట్టిన మట్టి వినాయక విగ్రహాల ప్రోత్సాహానికి క్రమంగా ఆదరణ పెరుగుతోంది. గత 12 ఏళ్లుగా సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తూ.. పట్టణ ప్రజలు, వినాయక మండ పాల నిర్వాహకుల్లో పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్నారు. సుమారు 12 ఏళ్ల క్రితం మెట్‌పల్లి పట్టణంలో కేవలం ఒకటి, రెండు మండపాల్లో మాత్రమే మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేవారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని వినాయక మండపాల నిర్వాహకులను స్వయంగా కలిసి మట్టి విగ్రహాల ప్రాధాన్యాన్ని వివరించారు. మట్టి విగ్రహాలను వినియోగించడం వల్ల పర్యావరణానికి కలిగే మేలు, నీటి వనరుల పరిరక్షణకు దోహదపడే అంశాలను తెలియజేస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సంఘం చేపట్టిన నిరంతర అవగాహన కార్యక్రమాల ఫలితంగా ప్రస్తుతం మెట్‌పల్లి పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లోని అనేక వినాయక మండపాల నిర్వాహకులు మట్టి విగ్రహాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఏళ్ల తరబడి సాగిన అవగాహనతో మట్టి వినాయకుడికి ఆదరణ పెరగడం పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో వచ్చిన మార్పుకు నిదర్శనంగా నిలుస్తోంది. పర్యావరణ హితమైన వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కోట కిరణ్ కుమార్ పేర్కొన్నారు.

కోతలు లేని కరెంటు కోసం రైతుల ధర్నా

18గంటల విద్యుత్ సరఫరా కోసం ఏఈకి రైతుల వినతి.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త: వ్యవసాయానికి కోతలు లేని నిరంతర 18గంటలు విద్యుత్ సరఫరా కోసం రైతులు ధర్నా నిర్వహించి, విద్యుత్ శాఖ రూరల్ ఏ.ఈ రమేష్ కు మండలంలోని ఆత్మకూర్ విద్యుత్ ఉప కేంద్రంలో శుక్రవారం రైతులు వినతిపత్రం సమర్పించి,నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా రైతులు విద్యుత్ ఉప కేంద్రం ఎదుట,గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రధాన రహదారిపై బైటాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ.. వర్షా భావ పరిస్థితుల వల్ల రైతులు వేసిన పంటలకు నీరందక, విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం వల్ల పంట నష్టం జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కోతలు లేని విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. అనంతరం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. విమోచన పోరాట చరిత్రను భావితరాలకు అందించేందుకు స్మారక కేంద్రాలు, మ్యూజియంలు ఏర్పాటు చేయడంతో పాటు పాఠ్యపుస్తకాల్లో చరిత్రను పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ ప్రతిపాదించిన తెలంగాణ సప్త సంకల్పాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు పంట ఎండకముందే ప్రభుత్వం స్పందించాలి

టిఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రఘు



మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త : కోరుట్ల నియోజకవర్గంలో వరి రైతు లు సాగునీరు, విద్యుత్ కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టీఆర్ఎస్ కోరుట్ల ఇన్‌చార్జి డాక్టర్ రఘు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గంగనాల కాలువకు నీరు అందక రైతులే శ్రమదానం చేయాల్సి వస్తోందన్నారు. ఎస్సారెస్పీ నుంచి తక్షణమే 10 టీఎంసీల నీటిని విడుదల చేసి, చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. కాలువ నీరు అందని సమయంలో బోర్ల ద్వారా నీరందించేందుకు విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కోరారు. "పంట ఎండిన తర్వాత పరిహారం కాదు.. పంట ఎండకుండా కాపాడటమే ప్రభుత్వ బాధ్యత" అని డాక్టర్ రఘు అన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మల్లాపూర్ ప్రభాతవార్త : గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ తోట మాధురి రాజారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవా రం గ్రామస్తులకు దోమల బెడదను తొలగించేలా గ్రామంలో ప్రతి కాలనీలో దోమల స్ప్రే చేయించారు. గ్రామస్తుల శ్రేయస్సు నిరంతరం పాటుప డుతున్నామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట మాధురి రాజారెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులున్నారు.



మెట్‌పల్లి వార్త



ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోట దుర్గరాజ్

అభినందించిన జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

ఎన్ఎస్ యుఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోట దుర్గరాజ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవా రం మెట్‌పల్లిలోని జువ్వాడి భవన్‌లో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. మెట్ పల్లి పట్టణానికి చెందిన యువ నాయకుడిగా కోట దుర్గరాజ్ విద్యార్థి, యువజన సమస్యలపై చురుకుగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తూ భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని అభినందించారు. కార్యక్రమంలో కర్ణాకర్ రావు, వెంకట్ రెడ్డి, అందే మారుతి, వెల్ముల శ్రీనివాస్ రావు, ప్రవీణ్ కుమార్, పుప్పాల నగేష్, గంగారెడ్డి, జగన్, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన .. చైర్మన్ హామీతో విరమణ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

మున్సిపల్ అధికారులు, సిబ్బందికి కొంతమంది ప్రజాప్రతినిధులు విధుల కు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపిస్తూ మున్సిపల్ సిబ్బంది శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి కమిషనర్, సిబ్బందితో సమావేశమై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, ఉద్యోగులకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీంతో సిబ్బంది నల్లబ్యాడ్జీల నిరసనను విరమించారు. గత వారం కొంతమంది వ్యక్తులు అధికారులు, సిబ్బందిని బెదిరిస్తూ విధులకు ఆటంకం కలిగించడంతో ఉద్యోగులు ఆవేదనకు గురయ్యారని కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఉద్యోగుల ఆత్మగౌరవం, భద్రత కోసం నిరసన చేపట్టామని, చైర్మన్ భరోసా ఇవ్వడంతో విరమించినట్లు వెల్లడించారు.

ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరుపై

జువ్వాడి నర్సింగరావుకు ఘన సత్కారం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ఈఎస్ఐ ఆసు పత్రిని కోరుట్ల లో మంజూరు చేయించేం దుకు ప్రత్యేకంగా కృషి చేసిన తెలంగాణ వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావును మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైసోద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్ మాట్లాడుతూ.. కోరుట్లలో ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు కావడం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక ముందడుగు అని అన్నారు. ప్రభుత్వ పెద్దలతో ప్రత్యేకంగా మాట్లాడి ఆసుపత్రి మంజూరుకు కృషి చేసిన జువ్వాడి నర్సింగరావుకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, మెట్‌పల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి జెట్టి లక్ష్మణ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మాధవరెడ్డి, ముఖిమ్, బర్ల వంశీ, పులిమామిడి ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రావు, నవీన్‌రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..

పనుల్లో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలి..
ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి
తదుపరి సమావేశం నాటికి స్పష్టమైన పురోగతి కనిపించాలి
ప్రతినిధులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలి
అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారుజిల్లాలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన ప్రతి అభివృద్ధి పనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. పనుల అమలులో ఏవైనా సమస్యలు ఎదురైతే వాటిని వెంటనే పరిష్కరించాలని, అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి అయినా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు మధ్యలో నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.మండలాల వారీగా పూర్తయిన పనులు, పురోగతిలో ఉన్న పనులు, ప్రారంభం కాని పనుల వివరాలను కలెక్టర్ సమీక్షించారు. తదుపరి సమీక్ష సమావేశం నాటికి ప్రతి పనిలో స్పష్టమైన పురోగతి కనిపించేలా అధికారులు లక్ష్యాలను నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు.స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని భూ సమస్యలు, సాంకేతిక సమస్యలు, ఇతర పరిపాలనా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కొన్ని భవన నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నందున, వాటిని త్వరితగతిన పూర్తి ప్రక్రియలు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.జిల్లాలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పరిధిలో మొత్తం 2,949 పనులకు రూ.497.03 కోట్ల అంచనా వ్యయం ఉండగా, ఇప్పటివరకు రూ.128.13 కోట్ల వ్యయం జరిగినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వీటిలో 842 పనులు పూర్తికాగా, 839 పనులు పురోగతిలో, 1,268 పనులు ప్రారంభం కాలేదు. 127 ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలు చాలాకాలంగా పరిష్కారం కాకుండా ఉన్నందున వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాల పనుల్లో పురోగతి చాలా తక్కువగా ఉందని, పనుల వేగాన్ని గణనీయంగా పెంచాలని సూచించారు. అలాగే రెండేళ్ల క్రితం మంజూరైన కిచెన్ షెడ్లు, అంగన్‌వాడీ భవనాలు, మరుగుదొడ్లు, గ్రామపంచాయతీ భవనాల పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేదని, వాటిని ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రారంభం కాని పనులన్నీ వచ్చే వారం క్షేత్రస్థాయిలో ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి రాజా గౌడ్ ఈ ఈ పంచాయతీరాజ్ లక్ష్మణరావు పంచాయతీరాజ్ ,ఇంజినీరింగ్ శాఖ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనపై దృష్టి సారించాలి....

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. రమేష్ బాబు

కొడిమ్యాల, ప్రభాతవార్త: విద్యార్థులు చిన్ననాటి నుంచే తమ భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై. రమేష్ బాబు సూచించారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన వెల్‌కమ్ పార్టీ-2026 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇంటర్మీడియట్ విద్య విద్యార్థి జీవితంలో కీలకమైన దశ అని, ఈ సమయంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. చదువులో మంచి మార్కులు సాధించడంతో పాటు జ్ఞానం, క్రమశిక్షణ, సమయపాలన, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తోందని, కళాశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ నూతన విద్యార్థులకు స్వాగతం పలికి, విద్యా, సాంస్కృతిక, క్రీడా, సహపాఠ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, వినోద కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త; జగిత్యాల జిల్లా కేంద్రం లో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అసెంబ్లీలో ప్రస్తావించారు. కరీంనగర్ నిజామా బాద్ సిద్ది పేట ఐటీ హబ్ లను పూర్తి స్థాయిలో విని యోగంలోకి తీసుకు రావాలి.. ఐటీ హబ్ వల్ల ఐటీ విద్యార్థు లకు నిరుద్యో గులకు చాలా ఉపయోగంగా ఉంటుం దని ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఉత్తర తెలంగాణ లో జగిత్యాల ముఖ్యమైన ప్రాంతం అని ఐటీ హబ్ ఏర్పాటు వల్ల నిరుద్యోగులు అందరికీ చాలా ఉపయోగం గా ఉంటుంది. గత ప్రభుత్వంలో ఐటీ మంత్రిని జగిత్యాల లో ఐటీ హబ్ ఏర్పాటు చేయాలి అని కోరడం జరిగింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నపుడు శ్రీధర్ బాబు మంత్రి గా ఉన్నపుడు జే ఎన్ టి యు కళాశాల,బాసర ఐఐటీ వచ్చాయని అన్నారు.

ధర్మ రక్షణకు పాటుపడాలని వక్తల పిలుపు...

ప్రణుతి జూనియర్ కళాశాలలో వి.హెచ్.పి, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అవగాహన సదస్సు...రాయికల్ ప్రభాతవార్త:యువత గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, జాతీయభావంతో దేశ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. బజరంగ్ దళ్ జగిత్యాల జిల్లా రాయికల్ ప్రఖండ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రణుతి జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన, మార్గదర్శక సదస్సు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, ఏఎస్ఐ సైఫుద్దీన్, కళాశాల ప్రిన్సిపాల్ బండెల తిరుపతి, శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా గోరక్ష ప్రముఖ్ వినయ్, మండల కోకన్వీనర్ రాజు, కళాశాల ప్రముఖ్ వరుణ్, రవి కిరణ్, ప్రశాంత్, అజయ్, బజరంగ్ దళ్ కార్యకర్తలు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా నిర్వహించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త: పట్టణంలో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు డిమాండ్ చేశారు. దేశ సమగ్రత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 వేడుకలు నిర్వహించాలని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ, సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు నివాళులు, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, ఒరగంటి చంద్రశేఖర్, కోడిపెల్లి గోపాల్‌రెడ్డి, నారపాక అశోక్, ఇట్టేడి శేఖర్‌రెడ్డి, దురిశెట్టి మమత, కొక్కు గంగాధర్, ఎర్ర లక్ష్మి, మ్యాదరి అశోక్, పీసు రాజేందర్‌రెడ్డి, సుధవేని మహేష్, భానుప్రియ, సింగం పద్మ, గుంటుక సదాశివ్, దశరథ్‌రెడ్డి, ఆముద రాజు, కట్ట విజయ్, గర్వందుల రమేష్ ఎన్జీఓ, ఇట్నేని రమేష్, సతీష్‌రెడ్డి, హన్మంత్‌రావు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



సారంగాపూర్ ప్రభాత వార్త : జిల్లాలో నేరాల నియంత్రణతో పాటు విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జగితాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలు, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులను పరిశీలించిన ఎస్పీ, కేసుల దర్యాప్తు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను సానుకూలంగా విని, వారికి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమం లో ఎస్సై గీత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

సొసైటీ నియామకాలపై విచారణ జరపాలి ..



కొడిమ్యాల, ప్రభాతవార్త: అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశాలు కల్పించకుండా వారధి సొసైటీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు, కొడిమ్యాల బీజేపీ మాజీ మండల అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఏవో కిషన్‌కు ఫిర్యాదు అందజేసినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 2015లో వారధి సొసైటీ (వ్ని.జుళీ/439/2015) ఏర్పాటు చేసినట్లు రవీందర్ తెలిపారు. సొసైటీలో నిరుద్యోగులు ఆన్‌లైన్ ద్వారా తమ పేర్లు, విద్యార్హతలను నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, అనంతరం సీనియారిటీ, అర్హతల ఆధారంగా సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల్లోని ఖాళీలను బట్టి అభ్యర్థులను పరిశీలించి కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానంలో నియమించాల్సి ఉంటుందని వివరించారు. అయితే సొసైటీలో పనిచేస్తున్న కొందరు సిబ్బంది నిబంధనలను ఉల్లంఘిస్తూ నియామక ప్రక్రియ చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. అభ్యర్థుల నుంచి డబ్బులు, వస్తువులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయని పేర్కొన్న ఆయన, ఈ వ్యవహారంపై అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

కరెంట్ కోతలకు వ్యతిరేకంగా నిరసన



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: చల్‌గల్ గ్రామంలో అప్రకటిత విద్యుత్ కోతలు,తీవ్రమైన లోవోల్టేజీ సమస్యలతో వరి పంటలు ఎండిపో తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. వ్యవసాయానికి నిరంతర,నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పెద్ద సంఖ్యలో రైతులు సబ్‌స్టేషన్‌ను ముట్టడించి విద్యుత్ శాఖ అధికారుల వైఖరికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. సమయానికి నీరందక పంటలు చేతికి వచ్చే దశలో ఎండిపోతున్నాయని,అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

మిల్లర్‌ల నుండి
ఎఫ్‌సీఐ బాయిల్డ్ రైస్ తీసుకోవాలి

పెండింగ్ బిల్లులు, చార్జీలు చెల్లించాలి
కలెక్టరేట్ ముందు రైస్ మిల్లర్ ల ధర్నా

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త: ఖరీఫ్, రబీ ధాన్యాన్ని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బాయిల్డ్ రైస్ గా తీసుకోవాలని జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అన్నమనేని సుధాకర్ రావు, బోనగిరి శశికిరణ్ అన్నారు. కరీంనగర్ జిల్లాలోని రైస్ మిల్లర్ లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు మహా ధర్న చేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం మిల్లుల్లో నిల్వలు పేరుకుపోవడంతో తదుపరి ధాన్యం సీజన్‌పై ప్రభావం పడే పరిస్థితి ఉందని, ఎఫ్‌సీఐ రా రైస్ మాత్రమే తీసుకుంటాననడం సరికాదన్నారు. ఎక్కువ విరిగిపోవడం, తేమ నష్టం, సహజ క్షీ ణత, సార్టెక్సింగ్ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఓటీఆర్, ఫిజికల్ వెరిఫికేషన్ ప్రక్రియను సులభతరం చేయాలని కోరారు. మిల్లింగ్ కోసం కేటాయించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేసి సిఎమ్ఆర్ గా అప్పగించేందుకు తగిన సమయం ఇవ్వాలని, మిల్లర్ల వద్ద ధాన్యం, బియ్యం నిల్వలు పేరుకుపోవడంతో గదువు పొడిగింపు అవసరమని తెలిపారు. ప్రస్తుతం మిల్లుల్లో ధాన్యం, సీఎంఆర్ నిల్వలు అధికంగా ఉండటంతో మిల్లింగ్ కార్యకలాపాలు మందగిస్తున్నాయని, ఎఫ్‌సీఐ గోదాముల్లో నిల్వ సామర్థం లేకపోవడంతో సిఎమ్ఆర్ బియ్యం నిల్వ చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ధాన్యం నిలువల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మిల్లర్లు కోరారు. ప్రస్తుతం నిల్వలను బట్టి తదుపరి సీజన్‌కు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మిల్లర్లకు రావాల్సిన మిలింగ్, డ్రాయేజ్, కస్టోడియన్, రవాణా చార్జలు, జీఎస్టీకి చెల్లింపులు, బకాయిలను వెంటనే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గిరిదర్ లాల్ దోడియా, రైస్ మిల్లుల యజమానులు, హమాలీలు, ఇతర కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ విమోచన దినోత్సవం
అధికారికంగా నిర్వహించాలి

బిజెపి రాష్ట్ర నాయకుడు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త : సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర నాయకులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారంమానకొండూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కల్పించేందుకు సాగిన చారిత్రక పోరాటానికి సెప్టెంబర్ 17 ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన రోజన్నారు. భారతదేశ సమైక్యత కోసం ఉక్కు సంకల్పంతో కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో చేపట్టిన చర్యల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని గుర్తు చేశారు. తెలంగాణ విముక్తి కోసం రజాకార్ల దౌర్జన్యాలకు ఎదురొడ్డి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వేలాది మంది వీరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు.ఇలాంటి మహనీయుల త్యాగాలను భావితరాలకు తెలియజేయడం ప్రభుత్వ బాధ్యత అని, సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారిక కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తెలంగాణ విమోచన చరిత్రను మరుగునపరిచే ప్రయత్నాలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని, ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి , మానకొండూరు మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, సెన్సార్ ఫిలిం బోర్డ్ మెంబర్ రాపాక ప్రవీణ్, జిల్లా నాయకులు అప్పని తిరుపతి, బొగ్గుల రమేష్, బూట్ల శ్రీనివాస్, దూలం కిరణ్ గౌడ్, మియాపురం లక్ష్మ ణచారి, మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన ప్రదీప్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు మీసా రమణయ్య, ప్రభాకర్, తిమ్మాపూర్ బీజేవైఎం మండల అధ్యక్షులు అరుణ్, బీజేవైఎం నాయకులు మర్రి ఆంజనేయులు పాల్గొన్నారు.



ప్రాచీన విజ్ఞానాన్ని గుర్తించండి

తాళపత్రాలు, గ్రంథాలు, శాసనాలు సేకరించాలి
డిజిటలైజ్ చేసేందుకు సహకరించాలి అడిషనల్ కలెక్టర్

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:ప్రాచీన విజ్ఞానాన్ని భద్రపరచడానికి, డిజిటలైజ్ చేసేందుకు జ్ఞాన్ భారతం మిషన్ కార్యక్రమాన్ని భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిందని, అందులో భాగంగా జిల్లాకు చెందిన ప్రాచీన తాళపత్రాలు, గ్రంథాలు, శాసనాలను గుర్తించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. జ్ఞాన్ భారతం మిషన్ లో భాగంగా విద్య, పురావస్తు, దేవాదాయ, మైనారిటీ,టూరిజం, సమాచార తదితర శాఖల అధికారులతో కలెక్టరేట్ లోని అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ప్రాచీన తాళపత్రాలు, గ్రంథాలు లోహాలపై, రాతిపై వివిధ భాషల్లో చెక్కిన పురాతన రచనలు, పద్యాలు వంటివి సేకరించాలని సూచించారు.కరీంనగర్ జిల్లాలో మరుగున పడిన అమూల్యమైన గ్రంథాలు, శాసనాలు వంటివి సేకరించాలని సూచించారు. ప్రార్థన మందిరాలు, చారిత్రక ప్రాంతాల్లో ఈ అమూల్య సంపద ఉండే అవకాశం ఉంటుందని, 70 సంవత్సరాల క్రితం నాటి ఏ గ్రంథాలనైనా గుర్తించాలని లేదా సేకరించాలని సూచించారు. సంస్కృతం, ఉర్దూ, తెలుగు, అరబిక్, పర్షియన్ తదితర భాషల్లో రాగి వంటి లోహాలు, తాటాకులపై రాసిన గ్రంథాలను గుర్తించి డిజిటలైజ్ చేయడం ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. భాషా పండితులు, పురావస్తు, టూరిజం, దేవాదాయ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పురాతన విజ్ఞానాన్ని గుర్తించి భద్రపరిచేందుకు సమన్వయంతో పని చేయాలన్నారు.జిల్లాకు చెందిన ప్రజలు ఎవరైనా ఇలాంటి పురాతన అమూల్య గ్రంథాలు, శాసనాలకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, విద్య దేవాదాయ, ఆర్కియాలజీ, టూరిజం, మైనారిటీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



దేవంపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మానకొండూర్, ప్రభాతవార్త : మండలంలోని దేవంపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ బండారిపల్లి శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ వరహాల చారి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరహాల చారి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, పావలా వడ్డీ రుణాలు వంటి పథకాలను అమలు చేసి ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కే డి సి సి డైరెక్టర్ జిడి శ్యాంసుందర్, ఉప సర్పంచ్ దాడి కార్తీక్, నాయకులు రేణిగుంట పరశురాములు, జిపిఓ శారద, కార్యదర్శి సుష్మా రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.







విద్యార్థులకు కంటిచూపు ప్రధానం

ఉచిత కంటి పరీక్షలు, అద్దాల పంపిణీ

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త : చదువుకునే విద్యార్థులకు రోజు వారి అభ్యాసానికి కంటి చూపే ప్రధానమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజగోపాల్ రావు అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ద్వారా సప్తగిరి కాలనీలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువులో రాణించడానికి కంటి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ద్వారా చిన్నారులు, విద్యార్థుల్లో వివిధ ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శైలేందర్, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, సప్తగిరి కాలనీ వైద్యాధికారి, పాఠశాల సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీపై చర్యలు చేపట్టాలి.

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్తకరీంనగర్ జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల అక్రమ వసూళ్లు, దోపిడీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అనవసర పరీక్షలు, అధిక ఫీజులు, మందుల పేరిట కార్పొరేట్ ఆసుపత్రులు సామాన్యులను నిలువునా దోచుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు స్పందించి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి ప్రైవేట్ హాస్పిటళ్ల తీరును పర్యవేక్షించాలని కోరారు. కవిత నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే, ఎంత పెద్ద రోగమైనా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచిత వైద్యం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ.

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను విడిచిపెట్టి మట్టి విగ్రహాలను వాడటంతో నీటి కాలుష్యాన్ని అరికట్టవచ్చని తెలిపారు. అంతకుముందు ఎకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు విత్తన సహిత మట్టి గణపతి విగ్రహాల తయారీ పోటీలతో పాటు పత్రుల ఔషధ గుణాలపై పోస్టర్ రూపకల్పన పోటీలు నిర్వహించి,విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డా. బి. రజని దేవి, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ డా. మనోజ్ కుమార్, అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.



సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలకం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార

సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలకమని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల వల్లనే దేశ భవిష్యత్తు మారుతుందని ఆ విషయం సమాజం గుర్తించిందన్నారు. ఎంపీడీవో తూర్పాటి సునీత మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల గొప్పతనం తెలుసుకున్న సమాజం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు. హుజురాబాద్



మండలంలో నో అడ్మిషన్స్ అనే విధంగా బోర్డు ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని దానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రతి ఏడాది ఉపాధ్యాయులను మరింత ప్రోత్సహించే ఉద్దేశంతో అవార్డులను అందిస్తున్నామని అన్నారు. ప్రతి ఏడు ఉపాధ్యాయుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మండలంలో మొత్తము 18 మంది ఉపాధ్యాయులను సన్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండలంలోని వివిధ కాంప్లెక్స్‌లో గల ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా ఉపాధ్యాయ సంఘాలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు దేవరం శోభారాణి, అనురాధ, శ్రీ భవాని, ఉపాధ్యాయ సంఘం నాయకులు పోలంపల్లి ఆదర్శ రెడ్డి, అజ్మీరా రవి నాయక్, చక్రధర్, భాగ్యరేఖ, కొండి రవీందర్, కొంపల్లి సంజీవ్, ఉపాధ్యాయులు, విద్యా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



విత్తన గణపతి విగ్రహాల పంపిణీ

జమ్మికుంట / హుజురాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణ పరిధిలో వినాయక చవితి పురస్కరించుకుని ఏర్పాటు చేయనున్న విఘ్నేశ్వరుని విత్తన మట్టి విగ్రహాలను పూజించాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తితో ప్రతి సంవత్సరం విత్తన మట్టి గణపతులను పూజిస్తూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో మట్టి గణపతులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి, మట్టి గణపతినే పూజించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తు, మట్టి గణపతిని పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన ఈ గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం గా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం అని అందరూ సంకల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

13న మాదిగల ఆత్మీయ సమ్మేళనం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త

హుజురాబాద్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న దళితబంధు రెండో విడత నిధుల విడుదల సాధనకై ఈనెల 13వ తేదీన ఎంఎంఎస్ (మాదిగ మహాశక్తి) ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనంఖి నిర్వహించ నున్నట్లు ఎంఎంఎస్ నియోజకవర్గ కన్వీనర్ మేకల రవీందర్ తెలిపారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మేకల రవీందర్ మాట్లాడుతూ... నియోజకవ ర్గంలో దళిత బంధు రెండో విడత నిధుల నిలిపివేత అనేది అతిపెద్ద సమస్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఈనెల 13న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి ఎంఎంఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసిం హులు, అలాగే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథు లుగా హాజరవు తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వేదికగా దళితబంధు నిధుల మంజూరుతో పాటు స్థానిక ంగా మాదిగలు ఎదుర్కొంటున్న పలు సమస్య లపై నాయకులు సుదీర్ఘంగా చర్చించ నున్నట్లు తెలిపారు. కావున నియోజ కవర్గం లోని మాది గలు, దళితబంధు లబ్ధిదా రులు పెద్ద సంఖ్యలో కదిలివచ్చి ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంఎం ఎస్ గౌరవ అధ్యక్షులు రాచపల్లి అనిల్, జమ్మి కుంట ఇం చార్జి మోరె ప్రవీణ్, వీణవంక కన్వీ నర్ జీడి తిరుపతి, ఇల్లంతకుంట మండల ఇంచార్జి కన్నూ రి ప్రవీణ్, హుజురాబాద్ ఇంచార్జి ములుగు మైసయ్య, నాయకులు పాల్గొన్నారు.

తక్షణమే నీరు విడుదల చేయాలి

ఎడవెల్లి కొండల్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలో తీవ్రమవు తున్న సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరిం చేందుకు లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండి) నుంచి కాకతీయ కాలువకు తక్షణమే నీటిని విడుదల చేయాలని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడవెల్లి కొండల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్ఎండిలో సుమారు 10 టిఎంసీల నీటి నిల్వలు ఉన్నప్పటికి ప్రభుత్వం, అధికారులు నీటి విడుదలలో జాప్యం చేయడం తగదని ఆయన విమర్శించారు. కాలువకు కనీసం రెండు తడుల నీటిని వదిలితే స్థానిక చెరువులు, కుంటలు నిండి భూగర్భ జలాలు పెరుగుతాయని, దీనివల్ల ప్రజల, రైతుల కష్టాలు కొంతమేర తీరుతాయని ఆయన వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే యుద్ధప్రాతిపదికన స్పందించి కాకతీయ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని ఆయన స్పష్టం చేశారు. దిగువ ఆయకట్టు కింద ఎకరాకు సుమారు రూ. 25 వేల నుంచి 30 వేల వరకు ఖర్చు చేసి రైతులు పంటలు సాగు చేశారని, ఆ పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే సాగునీరు విడుదల చేయాలని ఆయన తెలిపారు. వర్షాకాలం అయినప్పటికీ వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయి, బోరు బావుల్లో నీళ్లు లేక పంటలు చివరి పొట్ట దశలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు కోసం రైతులు కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారన్నారు. లోయర్ మానేరు డ్యాం ద్వారా రెండు వారాలపాటు సాగునీరు విడుదల చేస్తే రైతులకు పంటలు చేతికి వచ్చి గట్టెక్కే పరిస్థితి ఉందని, ప్రభుత్వం రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని నీటిని విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాతో సత్కారం..

ఇల్లందుకుంట, ప్రభాతావార్త:

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ పాఠశాల ఇల్లందకుంటలో 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులని గుర్తించి వారిని మెమంటో, సర్టిఫికెట్ అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యాధికారి రాములు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులు తయారు చేసే గొప్ప



వ్యక్తులు అని, తల్లి, తండ్రి తర్వాత గురువే మూలం అని ఆయన అన్నారు నేటి సమాజములో మారుతున్న పరిస్థితుల దృష్ట అదనంగా సన్మార్గముతో పాటు ప్రయోజకుడు గా తయారయ్యే విధంగా విద్యా బోధన జరగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, అన్ని సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ఏం.ఆర్.సి సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త





రెండో రోజుకు చేరిన ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడలు

హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త:

హుజురాబాద్ మండలంలోని విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు జరుగుతున్న మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు శుక్రవారం రెండో రోజు కొనసాగుతున్నాయి. రెండవ రోజు ఎస్జీఎఫ్ మండల స్థాయి ఆటల పోటీలు, కబడ్డీ తదితర ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో హుజురాబాద్ మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల నుండి బాల, బాలికలు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, రిటైర్డ్ ఎంఈఓ వీరస్వామి, ఎస్జీఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్, రిటైర్డ్ పిడి సొల్లు సారయ్య, వెంకట్ రెడ్డి, అంజయ్య, భాగ్య లక్షి మ్మ, రేణుక పాల్గొన్నారు.

బ్యాంకుల ముందు ఉద్యోగుల ఆందోళన

హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా బ్యాంకుల ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలోని అన్ని బ్యాంకులు మూతపడ్డాయి. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ... ఐదు రోజుల పని విధానాన్ని అమలు పరుస్తామని హామీ ఉన్నప్పటికి ఇప్పటి వరకు అమలు కాలేదు అన్నారు. ఎన్నో రోజులుగా ఐదు రోజుల పని విధానంపై బ్యాంకు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. పని భారం ఎక్కువ కావడం వల్ల ఎంతో మంది బ్యాంకు ఉద్యోగులు గుండెపోటుతో మరణిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల కోర్కెలను మన్నించి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకుల్లో సబ్ స్టాఫ్, క్లారికల్ పోస్టులను పూర్తి చేయాలని, పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ శ్యాంసుందర్ రెడ్డి, లాల్ మహమ్మద్, కుమారస్వామి, మాధవి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

జీతాలు పెంచాలని చలో అసెంబ్లీకి బయలుదేరిన ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

కమలాపూర్: ప్రభాతవార్త

తమ జీతభత్యాలు పెంచాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి బయలుదేరిన కమలాపూర్ మండల ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.కమలాపూర్ బస్టాండ్ లో ఆశా వర్కర్లు అసెంబ్లీకి వెళ్లేందుకు సిద్ధంగా ఉండగా పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. అనంతరం వారిని సొంత పూచికత్తుపై విడుదల చేసినట్లు తెలిసింది.అరెస్ట్ అయిన ఆశా వర్కర్లు:కన్నూరు గ్రామానికి చెందిన ఇ.కృష్ణవేణి, బొల్లారం మంజుల, ఆదికిల సరిత, గుండెడు గ్రామానికి చెందిన సుకినే సరిత, ఉప్పల్ గ్రామానికి చెందిన బుర్ర సంధ్య, గాజుల సుజాత, శనిగరం గ్రామానికి చెందిన వక్కల అనిత, భీంపల్లి గ్రామానికి చెందిన సులుగూరి గంగ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

దళితులపై జరుగుతున్న వివక్షను అరికట్టి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్

పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా, అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



పెద్దపల్లి, ప్రభాతవార్త: రాజ్యాంగం దళితులకు సమాన హక్కులు కల్పించినప్పటికీ క్షేత్రస్థాయిలో నేటికీ కుల వివక్ష, అంటరానితనం, సామాజిక బహిష్కరణ, భూ ఆక్రమణలు, దాడులు కొనసాగుతున్నాయని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దళితులపై జరిగే అట్రాసిటీ కేసుల్లో ఫిర్యాదులు స్వీకరించడంలో, కేసులు నమోదు చేయడంలో, పరిహారం అందించడంలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు తక్షణ న్యాయం అందించాలని, కేసు నమోదైన 45 రోజుల్లో అర్హులైన బాధితులకు ఆర్థిక సహాయం అందించాలని, పెండింగ్‌లో ఉన్న ఆర్హత సహాయాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు దళితుల సమస్యలపై ఐక్యంగా పోరాడేలా చర్యలు తీసుకోవాలని, కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక బహుమతులు వెంటనే అందించాలని కోరారు. దళితుల పట్టా, అసైన్డ్ భూములకు రక్షణ కల్పించి భూ సమస్యలను పరిష్కరించాలని, ఇల్లు లేని దళిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మోదుంపల్లి శ్రవణ్, జిల్లాల ప్రశాంత్, నాయకులు కుమ్మరి నవీన్, ఈర్ల లతా, శ్రీనివాస్, డీహెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెరక సతీష్, రెడ్డి, ఆది కృష్ణ, అభివర్ధన్, మధు, అరవింద్ శ్రీనాథ్, ఓంకార్, రాహుల్ పాల్గొన్నారు.



నవరాత్రి ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి ఎలాంటి అనుమతి లేదు

గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి ఎలాంటి అనుమతి లేదని గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శుక్రవారం గోదావరిఖని పోలీస్ స్టేషన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు గోదావరిఖని పోలీసుల ఆధ్వర్యంలో గోదావరిఖని పోలీస్ స్టేషన్ పరిధిలోని డీజే ఆపరేటర్లు, యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండప నిర్వాహకులు, భక్తులు వ నిబంధనలను ఉల్లంఘించకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా శుక్రవారం డీజే ఆపరేటర్లు, యజమానులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని, అదే సమయంలో పోలీస్ శాఖ సూచించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. డీజేకు దూరంగా ఉండి, బాజాతో భక్తి భావాన్ని చాటుకుందాం, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించి, గణనాథుని ఆశీర్వాదం పొందుదాం అని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో డీజే ఆపరేటర్లు, యజమానులు పాల్గొన్నారు.

నూతన డ్రైనేజీ పనుల ప్రారంభం



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో ప్రజలను దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు పంచాయతీ పాలక వర్గం చొరవతో తెరపడింది. స్థానిక ప్రభుత్వ పాఠశాల వద్ద నెలకొన్న ప్రధాన మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు శివాలయం వద్ద, అలాగే శ్రీరామోజు సంతోష్ ఇల్లు నుంచి మల్లయ్య ఇల్లు వరకు నూతన డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్స లక్ష్మీశంకర్, పలువురు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యుత్ లోవోల్టేజి సమస్యను పరిష్కరం



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య గ్రామంలో ఉండటం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సర్పంచ్ మద్దె వేణి రవి యాదవ్ విద్యుత్ అధికారులకు తెలపడంతో గ్రామంలో కొత్త డీటీఆర్ లను ఏర్పాటు చేయడంతో విద్యుత్తులో వోల్టేజి సమస్య తీరిందని ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ రవి అన్నారు. విద్యుత్ అధికారులు ఏడి టి రవీందర్ ఏ ఈ మోహన్ నాయక్ లైన్మెన్ మునిశ్వర్ దాసరి కోటి వార్డు సభ్యులు కార్యదర్శి పాల్గొన్నారు



ఎరుపు రంగులో మెరిసిన చిన్నారులు

గోదావరిఖని,ప్రభాత వార్త: రంగుల ప్రపంచంలో ఎరుపు రంగు ప్రత్యేకతను చిన్నారులకు పరిచయం చేస్తూ గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం రెడ్ కలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ప్రీ ప్రైమరీ చిన్నారులు ఎరుపు రంగు దుస్తుల్లో ముచ్చటైన వేషధారణలతో సందడి చేశారు. పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి మంజుల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎరుపు రంగు దుస్తులు, అలంకరణలు, వివిధ ఆకృతుల్లో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. వేడుకలను విజయవంతం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని ఆమె అభినందిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఓదెల,ప్రభాతవార్త: మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని ఓదెల మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం ఓదెల మోడల్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి వై. రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి వి. అనిల్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, క్లస్టర్ హెచ్ఎంలు పాల్గొన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 41 మంది ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు. మనము సమాజంలో మంచి పేరు గౌరవం గుర్తింపు సమాజంలో ఉందంటే దానికి ఉపాధ్యాయులే కారణమన్నారు ప్రపంచంలో అతి కష్టమైనదే విద్య ఇంతటి విద్యను అందించిన గురువులు తల్లిదండ్రులతో సమానం అన్నారు ప్రతి ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తములుగా తీర్చిదిద్దాలన్నారు. ఉత్తమ అవార్డులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్, సర్పంచులు కనికి రెడ్డి సతీష్, మద్దేవేణి రవి, గోలి లింగారెడ్డి, రాగిడి మంగ, అంబాల సారమ్మ, చొప్పరి సంధ్యారాణి, పుప్పాల పుష్ప, క్లస్టర్ హెచ్ఎంలు వి. పద్మ, వై. శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఎన్. ఏసుదాసు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శిరీష, కేజీబీవీ ప్రిన్సిపాల్ కె. జ్యోతి తదితరులతో పాటు వివిధ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన అవసరం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ

కోహిర్కర్‌గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు

పెద్దపల్లి, ప్రభాతవార్త: విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ ముప్పుపై పూర్తి స్థాయి అవగాహన అవసరమని అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్ అన్నారు. గురువారం గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్ మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ మహ మ్మారి వల్ల కలిగే తీవ్ర అనర్థాలను, సైబర్ క్రైమ్ వల్ల జరిగే నష్టాలను వివరించారు. అలాగే సైబర్ నేరాల బారిన పడితే నేరం జరిగిన మొదటి గంటలోనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి జరిగిన నష్టాన్ని వివరించాలని తెలిపారు. ఈ సదస్సులో డాక్టర్ అతుల్య, డబ్ల్యూపీసీ నాగరాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యశ్వంత్, ఉపాధ్యాయులు నుచ్చు శ్రీనివాస్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ తాని నరేష్, న్యాయవాది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాత వార్త : మండలంలోని జడ్.పి.హెచ్.ఎన్ మొట్లపల్లి పాఠశాలలో సర్పంచ్ తులా మనోహర్ రావు కంప్యూటర్ ల్యాబ్‌ను శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ 1989లో రాజీవ్ గాంధీ భారత దేశంలో కంప్యూటర్ విద్యను ప్రవేశ పెట్టారని రాష్ట్ర ప్రభుత్వము కూడా ప్రతిష్టాత్మ కంగా విద్యార్థుల్లో కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు రాష్ట్రంలోని చాలా పాఠశాలకు కంప్యూటర్లను పంపిణీ చేశారని. వీటి ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించి రాబోయే రోజుల్లో భావి భారత పౌరులుగా శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీధర్‌రెడ్డి ఎస్ఎంసి చైర్మన్ రజిత ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



సుల్తానాబాద్, ప్రభాతవార్త: క్రీడల అభివృద్ధి, క్రీడాకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుల్తానాబాద్ ప్రాంతం క్రీడలకు పుట్టినిల్లుగా గుర్తింపు పొందిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటాలని సూచించారు. క్రీడలతో శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఎ ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ సురేష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వరప్రదీప్, జోనల్ కార్యదర్శి దాసరి రమేష్, మండల కార్యదర్శి తాండ్ర ప్రణయ్, సీనియర్ క్రీడాకారులు అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, భైరగోని రవీందర్ గౌడ్, అంతటి సంతోష్ గౌడ్, బొల్లి సత్యం, గెల్లు మధుకర్, పీఈటీలు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయానికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లాకర్ విరాళం.

.వేములవాడ ప్రభాతవార్త

:వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వేములవాడ శాఖ సిబ్బంది సేవా దృక్పథంతో 45 వేల రూపాయల విలువైన లాకర్‌ను విరాళంగా అందజేశారు.శుక్రవారం ఆలయ ప్రోటోకాల్ కార్యాలయంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వేములవాడ శాఖ ప్రతినిధులు, సిబ్బంది లాకర్‌ను ఆలయ ఈవో యురమాదేవికి లాంఛనంగా అందజేశారు. ఆలయ అవసరాల కోసం లాకర్‌ను అందించిన బ్యాంక్ అధికారులు, ఉద్యోగులకు ఈవో రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పీఆర్వో పెరుక శ్రీనివాస్, అకౌంట్ అడ్వైజర్ ఆగమరావు, తెలంగాణ



గ్రామీణ బ్యాంక్ వేములవాడ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక నవరాత్రులకు ముస్తాబవుతున్న భీమన్న ఆలయం

వేములవాడ ప్రభాతవార్త

:వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం ముస్తాబవుతోంది. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. విద్యుత్ దీపాలు, ప్రత్యేక తోరణాలతో భీమన్న ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శన క్యూలైన్లు, తాగునీరు తదితర మౌలిక వసతుల ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేస్తున్నారు. వినాయక నవరాత్రుల్లో



స్వామివారికి శాస్త్రోక్తంగా నిర్వహించే విశేష పూజలకు ఆలయాన్ని సిద్ధం చేస్తున్నట్లు ఆలయ ఈఒ రమాదేవి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

ప్రమాదకరంగా మారిన నాలుగు కూడళ్ల రహదారి

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

బోయిన్ పలి ప్రభాతవార్త

బోయిన్ పల్లి మండలం దేశాయి పల్లి మెయిన్ రహదారి బోయిన్ పల్లి నుంచి కొదురుపాకు వెళ్లే మెయిన్ రహదారి ఏదైతే ఉందో ప్రతిరోజు వేలాది వాహనాలు ఈ రహదారి వెంబడే ప్రయాణిస్తున్న సందర్భంలో ఈ రహదారి మీద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికారులు



స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకునే విధంగా ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, కురుమ సంజీవ్, బూరుగు రమేష్, బూరుగు పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ముందస్తు వినాయక ఉత్సవాల్లో భాగంగా ఎకో ఫ్రెండ్లీ గణేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 200 కు పైగా మట్టి విగ్రహాలను ఆకర్షణీయంగా తయారు చేసి బోయిన్పల్లి మండల కేంద్రంలో ర్యాలీగా వాడ వాడలా తిరుగుతూ 100కు పైగా మట్టి వినాయక విగ్రహాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. కరపత్రాలు పంచుతూ మట్టి వినాయకుడిని పూజిస్తే పర్యావరణం పరిరక్షి ంచబడుతుందని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడితే నీరు కాలుష్యం నేల కాలుష్యం ఏర్పడుతుందని గ్రామస్తులకు వివరించారు. తదనంతరం పాఠశాలలో జరిగిన ఎకో ఫ్రెండ్లీ గణేష్ ప్రదర్శన లో బంక మట్టితో, సున్నిపిండితో, పసుపుతో ఆకులతో,



కూరగాయలతో చేసిన వివిధ రకాల వినాయక విగ్రహాలను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏరువ రఘునాథ్ మాట్లాడుతూ వినాయకుడిని పూజించడం మన సంస్కృతిలో ఒక భాగమని, కాలుష్యాన్ని తగ్గించడానికి బంకమట్టితో చేసిన వినాయకులను పూజించినట్లయితే మరింత సంతోషకరమైన పండుగని జరుపు కోవచ్చునని తెలుపుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ గారి పిలుపుమేరకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్, కల్చరల్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తడగొండ లో ఇఫ్కో నానో ఎరువుల క్షేత్ర ప్రదర్శ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో ఇఫ్కో ఫీల్డ్ ఆఫీసర్ బండి రాజు ఆధ్వర్యంలో ఇద్దరు రైతుల పొలాల్లో నానో యూరియా, నానో డీఏపీ, నానో జింక్, సాగరిక ఎరువులపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.సాంప్రదాయ ఎరువుల కంటే నానో ఎరువులు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడినిస్తాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థి సాయి చందన అడిగిన ప్రశ్నకు సమాధానంగా, నానో ఎరువుల బాటిళ్లు కొనే రైతులకు ఉచిత ప్రమాద భీమా ఉందని తెలిపారు. ఒక బాటిల్ పై రూ.10 వేల చొప్పున గరిష్టంగా 20 బాటిళ్లకు రూ.2 లక్షల వరకు భీమా లభిస్తుందని, ఇది ప్రమాద మరణాలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో



రైతులు, యువకులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

విలాసాగర్ లో పోషణ్ అభియాన్



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి పోషణ్ అభియాన్ కార్యక్రమం విలాసాగర్ లోని అంగన్వాడి పాఠశాలల లో నిర్వహించారు. ప్రభుత్వం అంగన్వాడి పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, గ్రామ కార్యదర్శి, పలకవర్గం సభ్యులు ,మహిళా సంఘం నాయకులు ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగి ఈ కొండయ్యకు ఘన సన్మానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కొండయ్య జన్మదినం సందర్భంగా ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఈ కొండయ్య ఎన్నో సేవలు సమాజానికి చేశారని కొనియాడారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గడప కోటేష్ కుమార్ సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

బోయిని పల్లిలో మండలంలో జోరుగా అక్రమ వడ్డీ వ్యాపారం

నిరుపేదల అవసరాలను ఆసరాగా చేసుకొనిఅందిన కాడికి దోచుకుంటున్న వడ్డీ వ్యాపారులు పట్టించుకోని అధికారులు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలంలో అక్రమ వడ్డీ వ్యాపారం జోరుగా సాగుతున్నది మండలంలోని వివిధ గ్రామాలలో నెల మొదటి వారంలో1 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు వివిధ కుల సంఘాల చిట్టీలు జరుగుతాయి గ్రామీణ ప్రాంతంలో ఉండే ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అక్రమ వ్యాపారులు రెచ్చిపోతున్నారు బోయిన్ పల్లి మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి పైన అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్నాడని కేసు నమోదు అయినది అయినప్పటికీ కూడా అదే వ్యక్తి మళ్ళీ యదేచ్ఛగా అక్రమ వడ్డీ వ్యాపారం కొనసాగిస్తున్నాడు ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మండలంలోని అక్రమ వడ్డీ వ్యాపారులపై తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రైస్ మిల్లులకు అనుమతులు ఇవ్వొద్దంటూ గ్రామసభ

పంటలు, ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఉంటుందని గ్రామస్తుల ఆందోళన



గొల్లపల్లి, ప్రభాతవార్త: మండలంలోని అబ్బాపూర్ గ్రామ సరిహద్దులో నూతనంగా ఏర్పాటు చేయనున్న రెండు రైస్ మిల్లులకు అనుమతులు ఇవ్వొద్దంటూ గ్రామస్తులు గురువారం గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీకి రెండు రైస్ మిల్లుల ఏర్పాటుకు దరఖాస్తులు వచ్చినట్లు తెలుసుకున్న గ్రామస్తులు, వాటి ఏర్పాటుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.రైస్ మిల్లులు ఏర్పాటు చేస్తే దుమ్ము, పొగ, ఇతర వ్యర్థాల కారణంగా వాతావరణ కాలుష్యం పెరిగే అవకాశం ఉందని రైతులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల సమీపంలోని వ్యవసాయ పొలాలపై ప్రతికూల ప్రభావం పడి పంటల దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా కాలుష్యం కారణంగా గ్రామ ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యం, పంట పొలాలు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రైస్ మిల్లులకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై పార్టీలకతీతంగా గ్రామస్తులు, రైతులు ఏకమై గ్రామసభ ఏర్పాటు చేసుకుని తమ అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

ఆరవెల్లి నాయకురాలి దర్శనానికి భక్తుల తాకిడి



పెగడపల్లి, ప్రభాతవార్త: పెగడపల్లి మండలం ఆరవెల్లిలోని నాయకురాలి ఆలయానికి గురువారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రావణ మాసం సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. గ్రామ సర్పంచ్ భవాని లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నృసింహాలయంలో పెద్దపల్లి ఎంపీ పూజలు



ధర్మపురి, ప్రభాతవార్త: ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ శుక్రవారం దర్శించుకుని పూజలు నిర్వ హించారు. ఆలయానికి చేరుకున్న ఎంపీకి దేవస్థానం అధికారులు, అర్చకు లు ఆలయంలోకి ఘన స్వాగతం పలికారు.స్వామివారి దర్శనం అనం తరం వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం అందించారు. దేవస్థా నం కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదా న్ని అందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్, సూపరిం టెండెంట్ అల్వాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల తయారీపై అవగాహన



పెగడపల్లి, ప్రభాతవార్త: పెగడపల్లి మోడల్ స్కూల్‌లో శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా మట్టి విగ్రహాల ప్రాధా న్యాన్ని విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించారు.కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామసభలో వీబీజీ రామ్‌జీ పనుల ఎంపిక



పెగడపల్లి, ప్రభాతవార్త: పెగడపల్లి మండలం రాములపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం వీబీజీ రామ్‌జీ పథకం కింద చేపట్టాల్సిన పనుల ఎంపికపై సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అమీర్ శెట్టి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామానికి అవసరమైన పనులపై చర్చించి ఎంపిక చేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తల్లుల ఆరోగ్యమే పిల్లల ఆరోగ్యానికి పునాది



పెగడపల్లి, ప్రభాతవార్త: ఏడుమోట లపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ్ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు పోషక విలువలు, ప్రోటీన్లు కలిగిన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మ్యాక శ్రీవాణి సుధాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అజ్మీరా రజిత కుమార్, మార్కెట్ మాజీ చైర్మన్ తిరుపతి నాయక్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు మంగ, అరుణ, పాఠశాల ఉపాధ్యాయురాలు సమత, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి



బుగ్గారం ప్రభావార్త వినాయక చవితి వేడుకలను మండల ప్రజలు, మండపాల నిర్వాహకులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని బుగ్గారం ఎస్ఐ జి.నతీష్ సూచించారు. వినాయక మండపాల ఏర్పాటు, ఊరేగింపు, నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వినాయక వేడుకలు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతపై మండపాల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా, నిబంధనలు ఉల్లంఘించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను విజయవంతంగా నిర్వహించుకోవాలని మండల ప్రజలకు, నిర్వాహకులకు తెలిపారు.

పోషకాహారంతోనే రక్తహీనతకు చెక్



గొల్లపల్లి, ప్రభాతవార్త: పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెనుగుమట్ల అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు రక్తహీనతకు గురికాకుండా తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్ జ్యోతి, సర్పంచ్ నక్క స్రవంతి జమలాకర్, అంగన్వాడీ టీచర్లు సునీత, శాంత, శ్యామలత, ఆయాలు, ఆశా వర్కర్లు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

పోషకాహారంతో నే పిల్లల ఎదుగుదలకు దోహదం



బుగ్గారం ప్రభావార్త బుగ్గారం మండలం యశ్వంతరాపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ అభియాన్‌లో భాగంగా పోషణ మాసం కార్య క్రమాన్ని నిర్వహించారు. సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ నినాదంతో కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా చిన్నారులకు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి సరైన పోషకాహారం అందించడం ఎంతో ముఖ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నీలిమ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నీలిమ, గర్భిణులు, బాలింతలు, ఆశా కార్యకర్త తిరుమల, అంగన్‌వాడీ కార్యకర్తలు నీలరాణి, సత్యగంగ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలి

బుగ్గారం ప్రభావార్త మండలంలోని ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. రైతుకు సంబంధించిన భూమి వివరాలు, సాగు చేస్తున్న పంటలు, పంటల విస్తీర్ణం తదితర వివరాలను నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో రైతులకు అందే ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సేవలను మరింత సులభంగా అందించేందుకు అవకాశం ఉంటుంది. రైతులు సహకరించాలి బుగ్గారం మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఫార్మర్ హిస్టరీ నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు సూచించారు. రైతులు తమకు సంబంధించిన వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే వెంటనే వ్యవసాయశాఖ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి సరిచేసుకోవాలని తెలిపారు.

ధర్మపురి వార్త



ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలి: జిల్లాకలెక్టర్ సత్యప్రసాద్

ధర్మపురి, ప్రభాతవార్త: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మపురి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు జారీ చేసిన నోటీసులు, వాటిపై జరుగుతున్న విచారణ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాలు, ఆ వివరాల ఆన్‌లైన్ నమోదును పరిశీలించారు. అర్హులైన ఓటర్లు ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా చూడటంతో పాటు, అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల మేరకు సరిచేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌లో ప్రతి దశను పారదర్శకంగా నిర్వహించాలని, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. అనంతరం 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ధర్మపురిలో గోదావరి నది వద్ద జరుగుతున్న పనులను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



సభ్యుల సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి

గొల్లపల్లి, ప్రభాతవార్త: సంఘ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాట ులో ఉంటూ నాయి బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు రాసమల్ల రాజేశం అన్నారు. మండలంలోని రాఘవపట్నం నాయి బ్రాహ్మణ సంఘ భవనంలో శుక్రవారం సంఘ సభ్యుల సమావేశం నిర్వహించారు. సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షుడిగా రాసమల్ల రాజేశం, ప్రధాన కార్యదర్శిగా రాసమల్ల తిరుపతి, కోశాధికారిగా రాసమల్ల శ్రీకాంత్, గౌరవ అధ్యక్షుడిగా సమ్మెట లచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా రాసమల్ల రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ సభ్యులందరినీ కలుపుకొని ఐక్యతతో ముందుకు సాగుతామని తెలిపారు. నూతన అధ్యక్షుడిని సంఘ సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

పాత గూడూరు లో టేకు చెట్ల చోరీ



ఎండపల్లి ప్రభాతవార్త జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాత గూడూరు గ్రామ శివారులో టేకు చెట్ల చోరీ జరిగింది. రాజారాం పల్లి నుండి పాత గూడూరు, వెళ్లే డాంబర్ రోడ్డును ఆనుకొని ఉన్న పోసుగోటి రామారావుకు, చెందిన భూమి సర్వే నెంబర్ 410, 411,ల లో ఉన్న రెండు టేకు చెట్లను గుర్త తెలియని దుండగులు అర్ధరాత్రి రెండు గంటల సమయంలో రెండు చెట్లను నరికి ట్రాలీ వాహనంలో తరలించినారు. వాటి విలువ సుమారు 2 లక్షల రూపాయల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినారు.

గణపతి మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్ అనుమతి

రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో పట్టణాలు, గ్రామాల్లో మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి వేడుకలు నిర్వహించే వారు కచ్చితంగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఈ నెల 14వ తేదీ సోమవారం వినాయక చవితి పండుగ నేపథ్యంలో మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఇందుకోసం పోలీస్ పోర్టల్ వెబ్‌సైట్‌ను సందర్శించి దరఖాస్తుదారుల వివరాలు, విగ్రహం ఏర్పాటు చేసే ప్రాంతం, పోలీస్ స్టేషన్ పరిధి, విగ్రహం మరియు మండపం ఎత్తు, కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నంబర్లు, ప్రతిష్ఠాపన తేదీ, నిమజ్జన తేదీ, సమయం, ప్రదేశం మరియు నిమజ్జన ప్రదేశానికి చేరుకునే వాహనాల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. మండప నిర్వాహకులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, వాలంటీర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, చిరునామా తదితర సమగ్ర సమాచారాన్ని విధిగా వెబ్‌సైట్‌లో పొందుపరచాలని పేర్కొన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని పట్టణాలు, గ్రామాలలో ఏర్పాటు చేసే ప్రతి మండపం వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కావాలని, ఆన్‌లైన్ నమోదులో సమస్యలు వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి విగ్రహాలను మాత్రమే ఏర్పాటు చేయాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పటికీ కమిషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉంటుందని, వెంటనే డయల్ 112 నంబర్‌కు సమాచారం అందించి సహాయం పొందవచ్చని వెల్లడించారు. నిర్వాహకులందరూ నిబంధనలను పాటిస్తూ పండుగను ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేయాలని కోరారు.

మార్చి 2027 నాటికి ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి

పెద్దపల్లిలో ప్రభుత్వ ఆసుపత్రి, విద్యా సంస్థల నిర్మాణ పనుల ఆకస్మిక తనిఖీ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: మార్చి 2027 నాటికి ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ, పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధనకు సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుంటూ, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న భవన పనులను ఒప్పందంలో నిర్దేశించిన గడువు మేరకు మార్చి 2027 నాటికి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను స్పష్టం చేశారు. నాణ్యతతో పాటు నిర్ణీత గడువుకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధన, వారి విద్యా స్థాయిని పరిశీలిస్తూ, ప్రతి విద్యార్థికి అవసరమైన విద్యాపరమైన పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత సమయంలోగా సిలబస్ పూర్తి చేయాలని, విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి అదనపు బోధన, అవసరమైన సహాయాన్ని అందించాలని, ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని తెలపడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ పర్యటనలో తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ప్రతినిధి విశ్వప్రసాద్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలు..

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలోని యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు జిల్లా స్థాయి ఎస్ జీ ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలను సిద్ధం చేశా రు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఎస్ ఎన్ ఆర్ స్పోర్ట్స్ అకాడమీ వేదికగా 12వ తేదీ శనివారం ఈ పోటీలు నిర్వహించనున్నట్లు పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. 14, 17 సంవత్సరాల బాలబాలికల కేటగిరీలలో ఈ టోర్నమెంట్ ఉంటుందని స్పష్టం చేశారు. ఆసక్తి గల క్రీడాకారులు నిర్ణీత తేదీన ఉదయం 9 గంటలకు సరైన ధ్రువీకరణ పత్రాలతో అక్కడికి చేరుకుని రిపోర్ట్ చేయాలని కోరారు. ఈ పోటీలకు సంబంధించిన మరిన్ని వివరాలు కావాల్సిన వారు పీడీలు ప్రణయ్, వెంకటేష్, సత్యనారాయణలను లేదా 9396540067, 9618336976 ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించాల్సిందిగా తెలిపారు.

జిల్లా స్థాయి ఎంపిక ట్రయల్స్ నిర్వహణ

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా నుండి ఉత్తమ ఖోఖో ప్రతిభను గుర్తించి ఎంపిక చేసే లక్ష్యంతో జిల్లా స్థాయి ఖేలో ఇండియా ఖోఖో ఎంపిక ట్రయ ల్స్‌ను శనివారం నిర్వహిస్తు న్నట్లు పెద్దపల్లి జిల్లా ఖోఖో సంఘం జనరల్ సెక్రటరీ డా. వెల్పుల కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అప్పనపేట జెడ్పీహెచఎస్ వేదికగా ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ ట్రయల్స్‌లో బాలురు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. 2008 జనవరి 1 తర్వాత జన్మించిన వారు అర్హులని, క్రీడాకారులు తమ వెంట అసలైన ఆధార్ కార్డు, ఎసఎస్‌సి మెమో లేదా జనన ధ్రువీకరణ పత్రాలను విధిగా తీసుకురావాలని కోరారు. ఈ ప్రక్రియను విజయవంతం చేయడానికి ఖోఖో సంఘం జిల్లా అధ్యక్షులు టి. లక్ష్మణ్, ఇండియా కోచ్ ఇ. నరేష్, జిల్లా సంఘ అధ్యక్షులు డా. వేల్పుల సురేందర్ (పీఈటీ), పీఈటీలు తిరుపతి రెడ్డి, షఫీ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

రాజన్న ఆలయ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి : కలెక్టర్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వేములవాడ పట్టణంలో ఆర్‌అండ్‌బీ, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన కలెక్టర్,రాజన్న ఆలయ విస్తరణ పనులు, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇప్పటి వరకు పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు చేపడుతున్న 80 అడుగుల రహదారి విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. మురుగునీటి కాలువ, విద్యుత్ టవర్ల నిర్మాణం, రహదారి పనుల పురోగతిపై ఆరా తీశారు. ప్రతి పనిని నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను ప్రణాళిక ప్రకారం నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీటీఏడీఏ ఆధ్వర్యంలో జరుగు తున్న పనులను సంబంధిత శాఖల అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పరిశీలి స్తూ, నాణ్యతతో పాటు వేగవంతమైన పురోగతికి పర్యవేక్షణ చేయా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ భీమ్లా నాయక్, డీఈ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్, నీటిపారుదల శాఖ అధికారి దయాకర్, తహసీల్దార్ జయంత్, రాజన్న ఆలయ అర్చకులు పాల్గొన్నారు.





రామగుండం అభివృద్ధిపై

కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం..

నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం..

మొగిల్‌పహాడ్ భూములు కోల్పోతున్న వారికి ఉద్యోగ, ఉపాధి కల్పించాలి.. ఎన్టీపీసీ ప్లాంట్‌ను బి గ్రేడ్‌కు అప్‌గ్రేడ్ చేయాలి..

ఈఎస్ఐ ఆసుపత్రి, రైల్వే, విమానాశ్రయం కోసం కృషి

పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ..

ఎన్టీపీసీ,ప్రభాతవార్త: స్థానికుల సమస్యల పరిష్కారానికి, నిర్వాసితులకు న్యాయం చేసేందుకు రాజీలేని పోరాటం చేస్తామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం రామగుండం ఎన్టీపీసీ ప్రాంతంలో పర్యటించిన ఆయనకు ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు బాబర్ సలీం పాషా, గుమ్మడి కుమారస్వామి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.అనంతరం బాబర్ సలీం పాషా నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ మాట్లాడారు. రామగుండం ఎన్టీపీసీ కోసం భూములు కోల్పోతున్న మొగిల్‌పహాడ్ గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 600 ఎకరాల భూమిని కోల్పోతున్న వారికి నష్టపరిహారంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు.ఎన్టీపీసీ రామగుండం ప్లాంట్‌ను ప్రస్తుత సీ గ్రేడ్ నుంచి బి గ్రేడ్‌కు అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కాకా వెంకటస్వామి కాలం నుంచి కృషి చేస్తున్నామని, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు.రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై కేంద్ర మంత్రులతో చర్చిస్తున్నామని, రైల్వే సమస్యల పరిష్కారానికి అధికారులను ఎప్పటికప్పుడు కలుస్తున్నామని చెప్పారు. రామగుండం విమానాశ్రయం ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామని తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో సుమారు రూ.8 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు.రాజకీయ అంశాలపై స్పందించిన వంశీకృష్ణ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దళితుల పట్ల వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్నాయని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరుగుతున్నా బీజేపీ నాయకులు స్పందించడం లేదన్నారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో రాజకీయ డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.స్థానికుల హక్కులు, ఉపాధి, అభివృద్ధి అంశాల్లో ప్రజలకు న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తామని ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.

అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో ఘనంగా నాలెడ్జ్ ఫెస్ట్

విద్యార్థులకు జ్ఞానమే నిజమైన గుర్తింపు – డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త : జ్ఞానం చాలా విలువైనదని, విస్తృతమైన పరిజ్ఞానం ద్వారానే విద్యార్థులు సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపుతో పాటు అత్యుత్తమ ఉపాధి అవకాశాలను పొందవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసిన నాలెడ్జ్ ఫెస్ట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో నిరంతరం జ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగవచ్చని, వివిధ పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చని తెలిపారు. నాలెడ్జ్ ఫెస్ట్ లక్ష్యం: ఇలాంటి విద్యా ఉత్సవాలు విద్యార్థుల్లో జ్ఞానాన్వేషణ, పోటీతత్వం, సృజనాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. **పోటీల్లో భాగస్వామ్యం:** పాఠశాల స్థాయితో పాటు వివిధ సంస్థలు నిర్వహించే క్విజ్‌లు, పోటీ పరీక్షల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని నాలెడ్జ్ ఫెస్ట్‌ను విజయవంతం చేశారు.



దళితులను అవమానించేలా ప్రవర్తించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రభాతవార్త కోనరావుపేట

దళితులు నడిచిన రహదారి మలినమైందని, అపవిత్రమైందని వ్యాఖ్యానిస్తూ పసుపు నీటితో శుద్ధి చేసిన వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కోనరావుపేట మండల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామ్మోహన్ కు ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత సెప్టెంబర్ 7న ఎర్రబెల్లిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్ వైపు షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) యువకులు చేపట్టిన నిరసన కార్యక్రమం అనంతరం, దళితులు నడిచిన రహదారిని కొంతమంది వ్యక్తులు పసుపు నీటితో చల్లి శుద్ధీకరణ కార్యక్రమం చేపట్టినట్లు సామాజిక మాధ్యమాలు, వీడియోల ద్వారా తమ దృష్టికి వచ్చిందన్నారు.దళిత వర్గాలను తీవ్రంగా అవమానించేలా, అంటరానితనాన్ని ప్రోత్సహించేలా వ్యవహరించిన సదరు వ్యక్తులపై SC/ST Atrocities Act 1989, Act



1955, 2023 మరియు ఇతర సంబంధిత చట్టాల కింద తక్షణమే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, వారిని కఠినంగా శిక్షి ంచాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల నాయకులు,మండల ప్రెసిడెంట్..మండల వైస్ ప్రెసిడెంట్. జిల్లా కార్యదర్శులు, గ్రామ అధ్యక్షులు ప్రతినిధులు ఎస్సీ విభాగం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజులు, మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

.బీసీఏలోకి మార్చడంతో పాటు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలి

.50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

ఈనెల 13న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం

.వేములవాడ ప్రభాతవార్త:

ముదిరాజులు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, వారికి సామాజికంగా, ఆర్థికంగా అండగా నిలవాలని రాష్ట్ర నాయకులు, న్యాయవాది పిట్టల భూమేష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. తమ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13వ తేదీ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముదిరాజ్ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముదిరాజులు, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.బీసీఏలోకి మార్చాలిముదిరాజులను ప్రస్తుతం ఉన్న బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు పిట్టల భూమేష్ తెలిపారు. బీసీఏలోకి మార్చే ప్రక్రియ చేపట్టే ముందు ముదిరాజులకు 15 శాతం రిజర్వేషన్ కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయనున్నట్లు పేర్కొన్నారు.50 ఏళ్ల దాటిన వారికి పెన్షన్‌ముదిరాజులు, మత్స్యకారుల జీవన పరిస్థితులను



దృష్టిలో ఉంచుకుని 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు సంఘం నాయకులు వెల్లడించారు. చేపల వేట, మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవించే కుటుంబాలకు మరింత ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు.పెద్ద సంఖ్యలో తరలిరావాలిసమస్యల పరిష్కారం కోసం నిర్వహించనున్న కార్యక్రమానికి జిల్లాలోని ముదిరాజులు, మత్స్యకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యతను చాటాలని నాయకులు కోరారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొంటే తమ సమస్యల తీవ్రత ప్రభుత్వానికి మరింత స్పష్టంగా తెలియజేయగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రానమే లక్ష్మ ణ్, దేవుని నరసన్న, జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు న్యాయవాది రేగుల రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి తునికి నరేష్, సీనియర్ నాయకులు పిట్టల వెంకటేష్, కాసరవెల్లి పుల్లయ్య, వేములవాడ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పెండ్యాల శంకర్, మండల నాయకులు తుపాకుల మల్లేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ అధ్యక్షులు పండుగ రాజు, రుద్రంగి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బోండ్ల సత్యంతో పాటు పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎన్గల్ లో భూ రీసర్వే

భూ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తహసిల్దార్ భూపతి



చందుర్తి :ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ రీసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి తహసిల్దారు భూపతి అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో భూ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. భూ సర్వే ద్వారా రైతుల హద్దులను నిర్దేశించడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు ఈ కార్యక్రమంలో పాల్గొని భూ హద్దులను నిర్ధారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ చామంతి. జిపిఓ మాధవి. చాంద్ పాషా రైతులు పాల్గొన్నారు,

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఏ ఐ టీ యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలంలోని కొదురుపాక గ్రామంలో ఉదారి సంఘం సమావేశం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాముల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని 55 ఏళ్ల నిండిన కార్మికులకు 5000 పెన్షన్ ఇవ్వాలని, పెండ్లి కి ఒక లక్ష ,డెలివరీకి లక్ష అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న మల్లేశం శ్రీనివాస్ తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలి ఏ ఐ టీ యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండలంలోని కొదురుపాక గ్రామంలో ఉదారి సంఘం సమావేశం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాముల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని 55 ఏళ్ల నిండిన కార్మికులకు 5000 పెన్షన్ ఇవ్వాలని, పెండ్లి కి ఒక లక్ష ,డెలివరీకి లక్ష అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న మల్లేశం శ్రీనివాస్ తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

సమస్యల వలయం సర్వసభ్య సమావేశం....

గ్రామ సమస్యలపై అధికారులను నిలదీసిన సర్పంచులు

ప్రభాత వార్త కోనరావుపేట

గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. కోనరావుపేట మండల సమావేశం జెడ్పీ డెప్యూటీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి కే. లక్ష్మీ మ్మనారాయణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. యూరియా యాప్తో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వేరే మండలాల్లో దొరుకుతున్నా మండలంలో మాత్రం దొరకడంలేదని సర్పంచులు కుంటెల్లి నాగరాజు, బొజ్జం మల్లేశం అన్నారు. పాఠశాలల్లో తరగతి గదులు లేక చెట్లకిందే చదువుతున్నారని, తరగతి గదులు కావాలని, సుద్దాలలో 70 మంది విద్యార్థులుండగా 20 మందికే యూనిఫాంలు వచ్చాయని సర్పంచులు పన్నాల లక్ష్మారెడ్డి, మల్యాల స్వామిదాస్, నాగరాజు అన్నారు. మన ఊరు మనబడి పనులు పూర్తికాకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయని ధర్మారం సర్పంచ్ మిర్యాల్కార్ బాలాజీ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సమాచారం సర్పంచులకు ఇవ్వడంలేదని సర్పంచులు కుమ్మరి స్వప్న, అజ్మీరా జయరాం, బాలాజీ అన్నారు. విద్యుత్ లూజ్ వైర్లతో సమస్యలు ఎదురవుతున్నాయని, బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నా చర్యలు తీసుకోవడంలేదని ధర్మారం, కనగర్తి సర్పంచులు బాలాజీ, స్వామిదాస్ సభ దృష్టికి తెచ్చారు. పాఠశాలలో టాయిలెటు లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని పటిమల సర్పంచ్ గుండా వెంకటేశ్ అన్నారు.యూనిఫాంలు వచ్చాయని సర్పంచులు పన్నాల లక్ష్మారెడ్డి, మల్యాల



స్వామిదాస్, నాగరాజు అన్నారు. మన ఊరు మనబడి పనులు పూర్తికాకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయని ధర్మారం సర్పంచ్ మిర్యాల్కార్ బాలాజీ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సమాచారం సర్పంచులకు ఇవ్వడంలేదని సర్పంచులు కుమ్మరి స్వప్న, అజ్మీరా జయరాం,. బాలాజీ అన్నారు. విద్యుత్ లూజ్ వైర్లతో సమస్యలు ఎదురవుతున్నాయని, బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్యం/విక్రయిస్తున్నా చర్యలు తీసుకోవడంలేదని ధర్మారం, కనగర్తి సర్పంచులు బాలాజీ, స్వామిదాస్ సభ దృష్టికి తెచ్చారు. పాఠశాలలో టాయిలెట్లు లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని వట్టిమల్ల సర్పంచ్ గుండా వెంకటేశ్ అన్నారు. నిజామాబాద్ లో ఆయుష్ డాక్టర్ రావడంలేదని, మందులు కూడా లేవని సర్పంచ్ సింగం శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వరలక్షి మ్మ. ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, ఎంపీడీవో స్నిగ్ధ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పల్లిమక్తలో ప్రభుత్వ ఆరోగ్య శిబిరం

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రభుత్వ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆరోగ్య శాఖ సబ్ సెంటర్ సుద్దాల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో మలేరియా, డెంగ్యూ జ్వరాలతో పాటు షుగర్, బీపీ తదితర వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. అలాగే డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించి దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యుడు చిరంజీవి,ఏఎన్ఎం కవిత, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రావణ ముగింపు వేళ మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యక పూజలు.

వేములవాడ ప్రభాతవార్త:

శ్రావణ మాసం చివరి శుక్రవారం, అమావాస్యను పురస్కరించుకుని వేములవాడ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రమాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అర్చకులు వేదోక్తంగా శాస్త్రోక్త పూజలు, హోమం, పూర్ణాహుతి నిర్వహించడంతో పాటు మహిళా భక్తులతో సామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చనలు జరిపించారు. సాయంత్రం సూర్యాస్తమయ వేళ సంప్రదాయబద్ధంగా ఛాయానక్త పూజ నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి చీర, సారె, ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు శ్రీనివాస్ శర్మ, అర్చకులు, వేద పండితులు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

ట్రినిటీ ప్రైమ్ క్యాంపస్ లో ధ్యాన శిక్షణ తరగతులు

కొత్తపల్లి సెప్టెంబర్ ॥ (ప్రభాతవార్త) విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చదువుతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత కూడా చాలా ముఖ్యమని గుర్తించిన కరీంనగర్‌లోని ప్రముఖ విద్యాసంస్థ ట్రినిటీ ప్రైమ్ క్యాంపస్, తమ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ధ్యాన (మెడిటేషన్) తరగతులను నిర్వహించింది.ఈ తరగతులకు ప్రముఖ ధ్యాన శిక్షకులు హరీష్ హాజరై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. క్యాంపస్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రమశిక్షణతో వరసల్లో కూర్చుని, శిక్షకులు హరీష్ సూచనలను పాటిస్తూ ధ్యానం చేశారు. కొందరు విద్యార్థులు ఏకాగ్రతను పెంచుకోవడానికి వీలుగా తలపై పిరమిడ్ ఆకారపు క్యాప్‌లను కూడా ధరించడం విశేషం.ఈ సందర్భంగా ధ్యాన శిక్షకులు హరీష్ మాట్లాడుతూ, నేటి ఒత్తిడితో కూడిన విద్యా వ్యవస్థలో విద్యార్థులకు ధ్యానం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ధ్యానం చేయడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుందని, జ్ఞాపకశక్తి పెరుగుతుందని, ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుందని వివరించారు. చదువుపై ఏకాగ్రత పెరగడానికి, పరీక్షల భయాన్ని పోగొట్టుకోవడానికి ధ్యానం అద్భుతంగా పని చేస్తుందని ఆయన తెలిపారు.ట్రినిటీ ప్రైమ్ క్యాంపస్ యజమాన్యం



మాట్లాడుతూ, విద్యార్థులను కేవలం మార్కుల కోసం మాత్రమే కాకుండా, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఇందులో భాగంగానే విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడే ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తుంటామని చెప్పారు. ఈ ధ్యాన తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ధ్యానం చేస్తున్న దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

అపోలో రిచ్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :నగర ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. అపోలో రీచ్ హాస్పిటల్ సహకారంతో నగరంలోని 48వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కరె పద్మ అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు తమ ఆరోగ్యాన్ని



నిరక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని మేయర్ తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్యులుముందుకు వచ్చి మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాజ రమా శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, నాయకులు ఉప్పరపల్లి శ్రీనివాస్, పర్వతం మల్లేశం, అపోలో రీచ్ హాస్పిటల్ సిబ్బంది, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి

గంగిపల్లి సొసైటీలో రైతులకు అవగాహన సదస్సు

బార్డ్ పాలకవర్గ సభ్యుడు కొండూరి రవీందర్ రావు

మానకొండూర్, ప్రభాతవార్త : మండలంలోని గంగిపల్లి గ్రామంలోని ధనలక్ష్మీ ధాన్య విత్తన రైతు పరస్పర సహకార పరిమిత సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఇఫ్కో (ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్) కంపెనీ ఆధ్వర్యంలో నానో యూరియా, నానో డీఏపీ, పొటాష్, జింక్ వాడకంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బార్డ్ పాలకవర్గ సభ్యులు కొండూరి రవీందర్‌రావు, ఇఫ్కో కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. యూరియా వాడకాన్ని తగ్గించి, నానో యూరియా వాడడం వల్ల భూసారం దెబ్బతినకుండా పంట దిగుబడి పెరుగుతుందని వివరించారు. అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి నిస్సారమవుతుందని, నానో ఎరువులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాన్ని ఇస్తాయని తెలిపారు.అలాగే పంట పొలాల్లో లింగాకర్షణ బుట్టలు (ఫెరోమోన్ ట్రాప్స్) ఏర్పాటు చేసుకోవడం ద్వారా రెక్కల పురుగులను సమర్థవంతంగా అరికట్టవచ్చని, వరి పంటలో వచ్చే ఆకుముడత, కాండం తొలుచు పురుగు వంటి తెగుళ్లను ముందుగానే నివారించవచ్చని రైతులకు సూచించారు.పంట అవశేషాలను కాల్చడం వల్ల



కలిగే నష్టాలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. వరి కోత తర్వాత పొలాల్లో మిగిలిన గడ్డిని కాల్చడం వల్ల భూమిలో ఉండే వానపాములు, మిత్ర బ్యాక్టీరియా వంటి సూక్ష్మ జీవులు చనిపోయి భూసారం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. దీనివల్ల సేంద్రీయ కర్బన శాతం తగ్గి పంటలు సరిగా పండవని, కాబట్టి పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని సూచించారు.సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి భూమాతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇఫ్కో కంపెనీ బీమా పథకం ద్వారా మంజూరైన రూ. లక్ష యాభై వేల చెక్కును మృతి చెందిన రైతు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భ్రతు నాయక్,సొసైటీ చైర్మన్ రెడ్డి సీతారాం రెడ్డి, మాజీ చైర్మన్ పారుపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గంగిపల్లి సర్పంచ్ వాల ప్రదీప్ రావు, ఎరడపల్లి సర్పంచ్ కొయ్యడ రజిత, డైరెక్టర్లు,రైతులు,పాల్గొన్నారు.

వార్త కథనానికి స్పందన

చిగురుమామిడి ఏఈగా చంద్రశేఖర్ రెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త:ఎట్టకేలకు చిగురుమామిడి మండల విద్యుత్ ట్రాన్స్ కో ఏఈ గా చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల నుండి వీరు బదిలీ పై చిగురుమామిడి మండలం నకు వచ్చారు.గత వారం రోజుల కిందట "నెల దాటింది విద్యుత్ ఏఈ భర్తీ ఎప్పుడు" అనే శీర్షికన వార్త దిన పత్రిక లో వచ్చిన కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు నూతన ఏఈని భర్తీ చేశారు. మండలం లోని పదిహేడు గ్రామాలకు గాను ఇద్దరు ఏఈలు ఉండాలి. ఇందులో గత జూలై నెలలో ఒక ఏఈ బదిలీ కావడం వలన, ఇంచార్జిగా ఇందుర్తి ఏఈ కి బాధ్యతలు అప్పగించడం, ఒక్కరే పదిహేడు గ్రామాలు చూసుకోవాల్సి ఉండగా శాఖారమైన ఇబ్బందులు తలెత్తడం, రైతులు ఆందోళన చెందడం వంటివి జరిగాయి. ఎట్టకేలకు నూతన ఏఈ ని భర్తీ చెయ్యడం తో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన ఏఈ చంద్రశేఖర్ రెడ్డి



మాట్లాడుతూ విద్యుత్ కు సంబంధించిన సమస్యలు వెంట వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.





గీకురు కుటుంబాన్ని పరామర్శించిన ఈటెల

చిగురుమామిడి,ప్రభాతవార్త :హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండల మాజీ జడ్పీటీసీ,మాజీ సర్పంచ్ గీకురు రవీందర్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యమ సహచరులు,మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్ మృతి చాలా బాధాకరం అని, ఆప్తుడైన రవీందర్ ఇలా మరణించడం కుటుంబానికి, చిగురుమామిడి మండల ప్రజలకు తీరని లోటు అని అన్నారు.వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, చిరుమామిడి మండల బీజేపీ అధ్యక్షుడలు పోలోజు సంతోష్, బుద్దార్తి మహేందర్,గునుకుల మధుసుదన్ రెడ్డి, అచ్చ రవీందర్, తిప్పారపు శ్రీనివాస్, గందె చిరంజీవి, పెసరి హరీష్, పడాల శ్రీనివాస్, సిద్ధంకి అనిల్, నక్క రాజేందర్, మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మానకొండూరు లో రౌడీ రాజ్యం నడుస్తుంది.

.తిమ్మాపూర్,ప్రభాత వార్త మానకొండూరు నియోజకవర్గం లో రౌడీ రాజ్యం నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి డైరెక్షన్లు ఇస్తూ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. మొగిలిపాలెం సర్పంచ్ తట్ల తిరుపతిపై గురువారం దాడి జరగగా రసమయి బాలకిషన్, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు, మండల నాయకులు పరామర్శించారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి వెళ్ళిన సర్పంచ్ తిరుపతిపై కాంగ్రెస్ గూండాలు దాడికి దిగడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ వైఫల్యంతో పార్టీలో ఎవరు చేరడం లేదని, దీంతో అసహనానికి గురైన ఎమ్మెల్యే సూచన మేరకే దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ దాడి ముదిరాజ్, రజక జాతులపై జరిగిన దాడినని, దీనిపై ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సొసైటీ చైర్మన్ గా ఉన్న రమణారెడ్డి రైతులు యూరియా అడిగితే కూడా దాడులు చేస్తావా అని దుయ్యబట్టారు. తమ సర్పంచులు తప్పు చేస్తే ముక్కు నేలకు రాస్తానని అన్నారు. కవంపల్లి సత్యనారాయణ అతన్ని పార్టీ నుంచి, సొసైటీ పదవి నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో దళితుల గురించి మాట్లాడే కవంపల్లి దళితుడినైన తన దిష్టిబొమ్మ దహనం చేస్తున్నాడని ఆసహనం వ్యక్తం చేశారు. తాను నియోజకవర్గాన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తే, ఎమ్మెల్యే రౌడీ రాజ్యం నడిపిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు నుస్తులాపూర్ నుండి భారీ కార్లతో ర్యాలీ తీశారు. మొగిలిపాలెం చేరుకొని ఘటనపై ఆరా తీశారు. అనంతరం సర్పంచ్ తిరుపతి ఇంటికి వెళ్లి పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమానికి ఎమ్మెల్యే అయ్యారా.. గుండాలు తయారు చేసేందుకు అయ్యారా అని ప్రశ్నించారు. మీరు ఒక్కరిని కొడితే మేము వంద మందిని కొడుతమన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక ముందు దాడులు జరిగితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. అలాగే పలువురు ముదిరాజ్ సంఘం నేతలు మద్దతు పలికారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్, కార్పొరేటర్ కల్వ మల్లేశం, నాయకులు పాశం అశోక్ రెడ్డి, వంతడుపుల సంపత్, ఎలుక ఆంజనేయులు, మేకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ గుడిలో ఆకస్మాత్తుగా కూలిన పైకప్పు

తృటిలో తప్పిన పెను ప్రమాదం...

ఊపిరి పీల్చుకున్న భక్తులు

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త

స్థానిక హుజురాబాద్ పట్టణంలో సుమారు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన హనుమాన్ దేవాలయం శిథిలావస్థకు చేరుకుంది. దశాబ్దాలు గా ఎందరో ప్రజా ప్రతినిధులు ఉన్నప్పటికీ ఆలయ అభివృద్ధికి ఎవరూ ముందుకు రాలేదు.

కూలిన పైకప్పు.. తప్పిన పెను ప్రమాదం.... శ్రావణ మాస చివరి శుక్రవారం కావడంతో భక్తులు ప్రదక్షి ణలు చేస్తుండగా హఠాత్తుగా ఆలయ పైకప్పు కూలి ఇద్దరు భక్తుల మీద పడటంతో తీవ్ర గాయాలైనారు. వెంటనే అప్రమత్తమైన దేవాలయ సిబ్బంది గాయపడిన భక్తులను హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా, ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉంది. శనివారం గుడికి అత్యధిక సంఖ్యలో వచ్చే భక్తుల భద్రత దృష్ట్యా ప్రదక్షి ణలు నిలిపివేసి తగు జాగ్రత్తలు





తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రణవ్‌బాబు భరోసా...! ఇటీవల హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు చొరవతో ఎస్డీఎఫ్ నిధుల నుండి రూ. 20 లక్షలతో నూతన కళ్యాణ మండప నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఆలయ పాలకవర్గ చైర్మన్ కొలిపాక శంకర్, వైస్ చైర్మన్ బళ్ళు పూర్ణ చందర్ తెలిపారు. ఆయన జన్మదినం నాడే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అదే సమయంలో గుడి పైకప్పు శిథిలావస్థను స్వయంగా పరిశీలించిన ప్రణవ్ బాబుకు.. దాని పునర్నిర్మాణం కోసం పాలకవర్గం విజ్ఞప్తి చేసింది. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన, ఆలయ పైకప్పు నిర్మాణానికి కూడా తాను తప్పకుండా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. తన పుట్టినరోజు నాడు ఈ గుడి అభివృద్ధి పనుల్లో భాగం కావడం చాలా సంతోషంగా ఉందని భక్తులకు, పాలకవర్గానికి ఆయన భరోసా ఇచ్చారు. నూతన కళ్యాణ మండపానికి నిధులు మంజూరు చేసిన ఘనత ఒక్క ప్రణవ్ బాబుకే దక్కుతుందని పాలకవర్గం కొనియాడింది. తక్షణమే నిధులు మంజూరు చేయాలి....ఆయన ఇచ్చిన మాట ప్రకారం.. ఇప్పుడు ప్రమాదవశాత్తు కూలిపోయిన గుడి పైకప్పు నిర్మాణానికి కూడా తక్షణమే నిధులు మంజూరు చేయించి భక్తుల ఇబ్బందులు తొలగించాలని, ఆలయాన్ని పునర్నిర్మించి భక్తుల కోరికను తీర్చాలని పాలకవర్గం, స్థానికులు వొడితల ప్రణవ్ బాబును కోరుతున్నారు.

సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దమనకాండ నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన చారిత్రక ఘట్టమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా, అత్యంత ఘనంగా నిర్వహించాలని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం హుజురాబాద్‌లోని దర్శిని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటికీ, తెలంగాణ ప్రజలు మాత్రం మరో 13 నెలల పాటు నిజాం కబంధ హస్తాల్లో మగ్గిపోయారని గుర్తుచేశారు. వేలాది మంది అమరవీరుల ప్రాణ త్యాగాలు, నాటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు సంకల్పంతో చేపట్టిన ఖిఆపరేషన్ పోలోఖి ఫలితం గానే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థా నం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే తెలంగాణ విమోచన చరిత్రను విస్మరించాయని ఆయన విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం సెప్టెంబర్ 17ను ఖిప్రజా పాలన దినోత్సవంఖి పేరుతో నిర్వహిస్తూ, అసలైన విమోచన చరిత్రను పక్కన పెడుతోందని ఆరోపించారు. ఈ నెల 17న హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంతో పాటు కరీంనగర్ జిల్లాలోని ప్రతి గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ప్రజలకు, బీజేపీ శ్రేణులకు ఆయన పిలుపు నిచ్చారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు కనుమల గణపతి, రావుల భాస్కర్ రెడ్డి, గంగిశెట్టి రాజు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, పారుపల్లి కొండల్ రెడ్డి, కొలగాని రాజు, దొంతరవేణి రమేష్, ర్యాకం శ్రీనివాస్, కౌన్సిలర్లు కొలుగూరి సుమలత, శీలం శ్రీనివాస్, సర్పంచులు ఉప్పు మహేష్, కుమార్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయితీకి వెళ్లిన సర్పంచ్‌కు బటన్ చాకుతో ఘన సన్మానం....!

పోలీసులకు ఫిర్యాదు...

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త

హుజురాబాద్ మండలంలోని శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలో యువకుల మధ్య జరుగుతున్న గొడవను విడిపించి, పెద్దరికం నిలబెట్టుకుందామని వెళ్లిన గ్రామ సర్పంచ్ కొండ ిగూటి ప్రవీణ్‌కు.. అదే గ్రామానికి చెందిన కొంద రి యువకులు బటన్ చాకుతో ఘనంగా సత్కరి ంచారు. గురువారం రాత్రి ప్రథమ పౌరుడిగా పరిస్థితిని అదుపు చేసేందుకు ఆయన అక్కడికి చేరుకోగా.. పాతకక్షలు మనసులో పెట్టుకున్న కొందరి వ్యక్తులు తన అనుచరులతో కలిసి వచ్చి ఆకస్మాత్తుగా చాకుతో దాడికి తెగబడ్డారు. సర్పంచ్ గొంతు, పొట్ట, మెడ భాగాలపై విచ ్ఛణారహితంగా దాడికి యత్నించగా, ఆయన అప్రమత్తంగా వ్యవహరించి తృటిలో ప్రాణా పాయం నుంచి బయటపడ్డారు. ఈ క్రమంలో ఆయన పొట్ట, మెడకు గాయాలయ్యాయి.



గాయాలపాలైన సర్పంచ్ ఆ రాత్రి హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కు పరిగెత్తి బాధితులపై ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన గ్రామస్తులు నిందితులను అడ్డుకుని నిలదీయగా, సర్పంచ్‌ను ఎప్పటికైనా వదిలి పెట్టమని, ఆయన వల్ల మాకు అన్యాయం జరుగుతుందని యువకులు బదులిచ్చారు. తనపై హత్యాయత్నానికి పాల్ప డిన యువకుల పై కఠిన చర్యలు తీసుకో వడంతో పాటు తనకు రక్షణ కల్పించాలని కోరుతూ సర్పంచ్ ప్రవీణ్.. హుజూరాబాద్ సిఐ టి. కరుణాకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మట్టి గణపతినే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

మట్టి గణపతినే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్) అన్నారు .రానున్న వినాయక చవితి పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని యువతీ,యువకులు,నాతో సహా వినాయక మండప నిర్వాహకులు, భక్తులందరం మట్టి గణపతినే ప్రతిష్ఠించి పూజించాలనే సంకల్పంతో ముందుకు సాగుదామని తెలిపారు.ప్రస్తుతం వర్షాలు తక్కువగా కురవడంతో జమ్మికుంట పట్టణంలోని చెరువుల్లో నీటి లభ్యత చాలా తక్కువగా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో వినాయక నిమజ్జనానికి అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది కాబట్టి నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినప్పటికీ, నీటి కొరత కారణంగా పరిస్థితి సవాలుగా మారిందనీ తెలిపారు. ఈ నేపథ్యంలో మట్టి గణపతిని పూజించడం ఎంతో అనుకూలమైన మార్గం అని తక్కువ నీటిలోనే మట్టి గణపతిని నిమజ్జనం చేయవచ్చునని మట్టి విగ్రహం నీటిలో త్వరగా కరిగిపోవడంతో పర్యావరణానికి ఎలాంటి హాని కలగదని అన్నారు.

అందువల్ల రాబోయే రోజుల్లో నిమజ్జన కార్యక్రమాలకు ఉపయోగపడేలా అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందనీ తెలిపారు. పట్టణంలోని ప్రతి గణపతి మండపాల నిర్వాహకులు,భక్తులు ఈసారి మట్టి గణపతినే ప్రతిష్ఠించి పూజించి మన సంప్రదాయాలను కాపాడుతూ,పర్యావరణాన్ని పరిరక్షి స్తూ,నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని అందరం కలిసి మట్టి గణపతి నిమజ్జన కార్యక్రమానికి సహకరిద్దామని అన్నారు.మట్టి గణపతి మన సంప్రదాయానికి ప్రతీక,పర్యావరణ పరిరక్షణకు మార్గం అందరూ సహకరించాలని కోరారు. ..వీధి వ్యాపారులతో ప్రత్యేక సమావేశం...జమ్మికుంట పట్టణంలోని వీధి వ్యాపారులతో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

హుజూరాబాద్ వార్త



ఆదిత్య,అమృత హాస్పిటల్ ఆధ్వర్యంలో హిమ్మత్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

వీణవంక ప్రభాతవార్త

వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో శుక్రవారం జమ్మికుంట ఆదిత్య,అమృత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ (జనరల్ మెడిసిన్), డాక్టర్ భరత్ (న్యూరాలజిస్ట్), డాక్టర్ గ్రీష్మ (గైనకాలజిస్ట్) పాల్గొని గ్రామస్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన మందులను పూర్తిగా ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమానికి అవకాశం కల్పించిన గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలకు ఆదిత్య, అమృత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్క దేవేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని పేద, నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో వివిధ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలను ప్రజలకు అందించడంలో ఆదిత్య,అమృత హాస్పిటల్ యాజమాన్యం ముందుంటుందని తెలిపారు.

విద్యార్థులకు చదువుతో పాటు విలువలతో కూడిన విద్యానందించాలి

మండల విద్యాధికారి

వీణవంక, ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు విలువలతో కూడిన విద్యానందించాలనీ మండల విద్యాధికారిని సుద్దాల శోభారాణి అన్నారు. శుక్రవారం వీణ వంక మండల కేంద్రంలో నీ ఎంపీపీ సమావేశ మందిరంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులైన 20 మందికి సన్మాన కార్యక్రమం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాధి కారిని నేటి సమాజములో మారుతున్న పరిస్థితుల దృష్ట అదనంగా సన్మార్గముతోపాటు ప్రయోజకుడుగా తయారయ్యే విధంగా విద్యా బోధన జరగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన,ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్ ,స్కూల్ కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు ,చంద్రమోళి, సంపతాచార్య,శ్రీనివాస్,కిషన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యనాయకుడు కరుణాకర్ రెడ్డి, డిటిఎఫ్ నాయకుడు శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

మట్టి వినాయకుడే మన విగ్రహం - పర్యావరణాన్ని కాపాడుదాం

కమలాపూర్: ప్రభాత వార్త

కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మట్టి వినాయక విగ్రహాల తయారీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ జి. కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ పీఓ ఏ. జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ చేతులతోనే ఎంతో అందంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీఓ జ్యోతి మాట్లాడుతూ, ప్రస్తుతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు, రసాయన రంగుల వల్ల చెరువులు, నదులు తీవ్రంగా కలుషితమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సహజమైన మట్టితో తయారు చేసిన వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటు మన సంప్రదాయాన్ని కొనసాగించవచ్చన్నారు. విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంచడమే ఈ కార్యక్రమ లక్ష ్యమని తెలిపారు.ప్రిన్సిపాల్ జి. కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మట్టి వినాయకుడిని పూజించడం ద్వారా నీటి వనరులను కాలుష్యం బారిన పడకుండా కాపాడవచ్చని అన్నారు. ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.